నమస్తే తెలంగాణ

యాదాద్రి

భువనగిరి

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 16°

బుధవారం 3, జనవరి 2018 | ntnews.com | ntyadadri.com | పేజీలు : 16

భూసేకరణ వేగవంతం చేయాలి


- నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జోషి
- కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అనితారామచంద్రన్, జేసీ రవినాయక్

16

ఫుల్ కరెంట్



మంత్రి జగదీశ్‌రెడ్డిదీక్షతో 24 గంటల విద్యుత్

ప్రభుత్వ విప్ సునీతామహేందర్‌రెడ్డి

24 గంటలు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయిస్తూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రజల మన్ననలు పొందారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళ వారం మంత్రి నివాసంలో ఆమె కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

- 24 గంటల విద్యుత్ సరఫరా
- అన్నదాతలకు అద్భుత వరం..
- జిల్లాలో 89, 000 వేల వ్యవసాయ కనెక్షన్లు
- నిరంతర విద్యుత్‌తో రైతుల ఆనందం
- అన్నదాతలకు ప్రభుత్వం నూతన సంవత్సర కానుక
- సీఎం కేసీఆర్ చిత్రపటాలకు రైతుల క్షీరాభిషేకాలు

8

బంగారు తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలన్న సంచలనాత్మక నిర్ణయం అన్నదాతలకు అద్భుత వరమైనది. రైతుల కష్టాలు గుర్తెరిగిన సీఎం కేసీఆర్ వారి శ్రేయస్సు కోసం సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇందుకు నిలువెత్తు నిదర్శనమే 24 గంటల విద్యుత్. దీంతో సాగు విస్తీర్ణం పెరిగి పసిడి పంటలు పండనున్నాయి. అన్నదాత మోములో ఆనందం వెల్లివిరియనున్నది. జిల్లాలో నిత్యం ఒక మిలియన్ యూనిట్ విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు అదనపు సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త లైన్ల ఏర్పాట్లను విద్యుత్ అధికారులు సిద్ధం చేశారు. దేశంలోనే వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ చూపే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్ర పుటల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.

-యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ

వటపత్రశయనుడిగా శ్రీలక్ష్మీనృసింహుడు

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి అధ్యయనోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీలక్ష్మీనరసింహస్వామి వారు ఉదయం వటపత్రశాయిగా రాత్రి శ్రీమహావిష్ణువుగా భక్తులకు దర్శనమిచ్చారు. విశ్వశాంతి లోకకల్యాణార్థం నిర్వహించే ఉత్సవాల్లో దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కోసం ఆయా కాలాల్లో భక్తులను కాపాడేందుకు ఆవిర్భవించిన అవతారవిశేషాలను వివరించేందుకు నాటి అవతార అలంకార రూపాలను నృసింహుడి సన్నిధిలో భక్తులకు కనువిందు చేశారు. శ్రీకృష్ణ అవతార వైభవాన్ని స్థానాచార్యులు రాఘువాచార్యులు, ప్రధానార్చకులు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచర్యులు, కారంపూడి నర్సింహాచార్యులు వివరించారు.

-యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ



వటపత్రశాయి అలంకార సేవ ఎదుట పారాయణం చేస్తున్న ప్రధానార్చకులు, స్థానాచార్యులు

- రాత్రి మహావిష్ణువుగా భక్తులకు దర్శనం
- స్వామివారి వైభవాన్ని వివరించిన అర్చకులు

16



ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్

సమన్వయంతో పనిచేయాలి

- ఉమ్మడి జిల్లా టీఆర్‌ఎస్ నాయకులకు అధినేత పిలుపు
- అంతా మేలు జరుగుతుందని స్పష్టం చేసిన సీఎం కేసీఆర్

3

మంత్రాల నెపంతో ఇద్దరిపై దాడి

చౌటుప్పల్ రూరల్: మంత్రాల నెపంతో వృద్ధుడిని, మనువడిని చితిక బాదిన సంఘటన మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో మంగళ వారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిత్రాల సురేశ్(16) సోమవారం అర్ధరాత్రి పొరుగున ఉన్న బొల్లమోని జంగయ్య ఇంట్లోకి ప్రవేశించి దుస్తులు అపహరిస్తుండగా కుటుంబ సభ్యులు పట్టుకున్నారు. అతడి వద్ద దుస్తులతో పాటు పసువు, కుంకుమ గుర్తించారు. తాత చిత్రాల మల్లయ్య(70) చెప్పడంతోనే తాను దుస్తులు దొంగలించడానికి వచ్చానని చెప్పడంతో తాత మనువలపై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న ఏసీపీ ఆర్. రమేశ్, సీఐ నవీన్‌కుమార్, ఎస్సైలు సాయిలు, మల్లీశ్వరి, డిప్యూటీ తహసీల్దార్ మమత, సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి, వీఆర్వోలు ఖయ్యుం, గుత్తా వెంకట్‌రెడ్డి బాధితులను తరలించడానికి ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకున్నారు. పోలీసులు వారికి సర్దిచెప్పి బాధితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇరు వర్గాల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు చెప్పారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఏసీపీ ఆర్. రమేశ్

బ్యాటరీల కంపెనీలో చోరీ

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నారాయణగిరిలో ఉన్న ఆకాశ్ మెటల్ ఇండస్ట్రీలో దొంగతనం జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కంపెనీ యజమాని జగన్మోహన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కంపెనీలో బ్యాటరీలు తయారు చేస్తుంటారు. ప్రతిరోజులాగే ఆదివారం సాయంత్రం విధులు పూర్తిచేసుకున్న అనంతరం కంపెనీకి తాళంవేసి వెళ్లారు. సోమవారం జనవరి 1 సందర్భంగా సెలవుకావడంతో కంపెనీ తెరువలేదు. మంగళవారం ఉదయం కంపెనీ తెరిచిన యజమాని గోడౌన్‌లో నిల్వచేసిన బ్యాటరీల తయారీకి ఉపయోగించే లెడ్‌బార్‌లు చోరీకి గురైనట్లు గుర్తించారు. సీసీ కెమెరా పుటేజీ పరిశీలించగా గుర్తు తెలియని వ్యక్తి కిటికీ గుండా కంపెనీలో చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. కంపెనీ ప్రహరీ గోడకు సైతం కన్నంవేసి ఉండటాన్ని గమనించారు. ఆటోలో వచ్చిన దుండగులు రూ. 2 లక్షలు విలువైన 60 లెడ్‌బార్‌లను దొంగిలించినట్లు బాధితులు తెలిపారు. గతంలో కూడా దొంగతనం జరిగిందని వారు తెలియజేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాఘువేందర్‌గౌడ్ తెలిపారు.


సీసీటీవీలో నమోదైన దొంగతనం దృశ్యాలు

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 16 మందికి శిక్ష

భువనగిరి అర్బన్: జిల్లాలో గత వారం రోజుల నుంచి ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 16 మందికి కోర్టు శిక్ష విధించింది. మంగళవారం వీరిని భువనగిరి కోర్టులో హాజరుపర్చగా ఒకరికి 96 గంటల జైలుశిక్ష... రూ.2వేలు జరిమానా, మరొకరికి 76 గంటలు జైలుశిక్ష... రూ.2వేలు జరిమానా, మరొకరికి 48 గంటల జైలుశిక్ష... రూ.2వేలు జరిమానా, ఆరుగురికి 24 గంటల జైలుశిక్ష... రూ.2వేలు జరిమానా, ఏడుగురికి రూ.2వేలు చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్సై నాగేశ్వర్‌రావు తెలిపారు.


శబరికి తరలిన మాలాధారులు

శబరికి తరలిన అయ్యప్ప స్వాములు

తుర్కపల్లి: మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప మాలాధారులు మంగళవారం శబరిమలకి తరలివెళ్లారు. 41 రోజులుగా నియమనిష్టలతో దీక్ష పాటించిన అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని శబరికి తరలివెళ్లారు.

రేపు ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు

బొమ్మలరామారం: ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలు ఈ నెల 4న చౌటుప్పల్‌లోని షాదీఖానాలో నిర్వహించనున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ సమావేశానికి మండలం నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. సమావేశంలో పల్లపు మల్లేశ్, రామకృష్ణ, రవి, నర్సింహ, శ్రీకాంత్, శంకర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

వరికోత మిషన్ ఢీకొని కూలిన ట్రాన్స్‌ఫార్మర్


వరికోత మిషన్ ఢీకొనడంతో కూలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్

ఆలేరు రూరల్: వరికోత మిషన్ ఢీకొని ట్రాన్స్‌ఫార్మర్ కూలిపోయిన సంఘటన మంగళవారం మండలంలోని గొలనుకొండలో చోటుచేసుకుంది. బాధిత రైతు నాగార్జునరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గొలనుకొండ నుంచి అమ్మనబోలు వైపు వెళ్తున్న వరికోత మిషన్ గ్రామంలోని కమ్మరోళ్ల బావి వద్దకు రాగానే విద్యుత్ తీగలను ఢీకొట్టింది. విద్యుత్ వైర్లు తట్టుకోవడంతో ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభం కూలిపోయింది. షార్ట్‌సర్క్యూట్‌తో కరెంటు నిలిచిపోవడంతో ప్రమాదం తప్పింది.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఆలేరు రూరల్: సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంపీపీ కాసగల్ల అనసూయ, ఎంపీడీవో చిలుకూరి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో మంగళవారం వారు పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌టీవో లక్ష్మణ్, పీఆర్‌టీయూ నాయకులు ప్రవీణ్, మల్లిఖార్జున్, ఎలిజబెత్, ఉదయ్‌శ్రీ, సత్యవతి, సోమరాజు, సంధ్యారాణి, మంగు భాస్కర్, రాములు, వేణు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

బొమ్మలరామారం: పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన 2018వసంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణను మంగళవారం స్థానిక ఎంఆర్‌సీ భవనలో జడ్పీటీసీ మర్రి జయమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీహెచ్ కృష్ణారెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు పి.ఉపేందర్‌రావు, శ్రీహరిఅయ్యంగార్, పట్టాభి సీతారాంరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, కరుణాకర్, రమేశ్, పీఆర్‌టీయూ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ...

తుర్కపల్లి: టీపీయూఎస్ ఉపాధ్యాయ సంఘం 2018 సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మండల కేంద్రంలో ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, ఎంఈవో జె.కృష్ణ, సంఘం రాష్ట్ర నాయకులు పెసరు లింగరాడ్డి, ఉపాధ్యాయ నాయకులు టీవీ రావు, సత్యనారాయణ, స్వామి, రమేశ్, భాగ్యశ్రీ, సుభాషిణి, బాలలక్ష్మి, పావణి, ప్రసూన, మంజుల తదితరులు పాల్గొన్నారు.


బొమ్మలరామారం: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ మర్రి జయమ్మ



ఆలేరు రూరల్ : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనసూయ

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

తుర్కపల్లి: మండల కేంద్రానికి చెందిన పెండెం వెంకటలక్ష్మి(85) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా మృతురాలి భర్త ఈశ్వరయ్యకు తెలంగాణ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ కల్లూరి రామచంద్రారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతకుముందు వారు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారివెంట నాయకులు పడాల చంద్రం, బోరెడ్డి రాంరెడ్డి, బోయిని కృష్ణ, యాదగిరి, వెంకట్‌స్వామి తదితరులున్నారు.

పేదలకు అండగా నిలుస్తా...

రాజాపేట: పేద ప్రజలకు అండగా నిలువడానికి తనవంతుగా కృషి చేస్తానని తెలంగాణ పరిరక్షణ కమిటీ కన్వీనర్ కల్లూరి రాంచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెలలో నిర్వహించే చిన్న మేడారం ఉత్సవాలకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. ప్రాజెక్టులను పనులను వేగవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు మహేందర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ఉత్తమ విద్యనందించాలి

ఆత్మకూరు(ఎం): ఉపాధ్యాయులు తమ హక్కులను సాధించడంతో పాటు విద్యార్థులకు ఉత్తమ విద్యను అందివ్వాలని ఎంపీపీ కాంబోజు భాగ్యశ్రీభానుప్రకాశ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పీఆర్‌టీయూటీఎస్ ఉపాధ్యాయ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయలాని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అంబాబాయి, సూపరింటెండెంట్ జ్ఞానప్రకాశ్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఉప్పలయ్య, ఈవోపీఆర్డీ రాములు నాయక్, కొరటికల్ ఉప సర్పంచ్ సత్తయ్య, పీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చిన్నం చిత్తరంజన్, ఎనూతల నర్సయ్య, రాష్ట్ర, జిల్లా నాయకులు పద్మారెడ్డి, శంకర్, రజిత, మల్లేషం, మండల నాయకులు సోమయ్య, రూప, కరుణాకర్, జానయ్య, వెంకటేశం, సబిత, పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం

రూ. 5లక్షలు ఆస్తినష్టం

భువనగిరి రూరల్: ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇంట్లో సామగ్రి దగ్ధమైన సంఘటన మండలంలోని పగిడిపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. బాధితులు, అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తోటకూరి వెంకటేశ్‌యాదవ్ ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లోని మంచాలు, పరుపులు, సోఫాలు, బీరువాతో పాటు ఇంట్లో నిల్వ ఉంచిన బియ్యం బస్తాలు దగ్ధమయ్యాయి. ప్రమాదంలో బీరువాలు ఉంచిన నగదు కూడా కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. ప్రమాదంలో రూ.5 లక్షలు ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.


ప్రమాదంలో దగ్ధమైన గృహోపకరణాలు

ప్రేమ విఫలమైందని రైలుకింద పడి యువకుడి ఆత్మహత్య

నల్లగొండ క్రైం: ప్రేమ విఫలమైందని రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం నల్లగొండ పట్టణంలోని హనుమాన్‌నగర్ సమీపంలో రైలు పట్టాలపై చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని బండసోమారం గ్రామానికి చెందిన కె. మహేష్(25) ప్రేమ విఫలమైందని మనస్తాపంతో గత నెలలో ఆత్మహత్య చేసుకునేందుకు నల్లగొండ రైల్వేస్టేషన్‌కు రాగా రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. తిరిగి మంగళవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్సై అచ్యుత్తమ్ తెలిపారు. మృతుడి తండ్రి శివరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

గ్రామ సమాగ్రాభివృద్ధికి పాటుపడాలి

తుర్కపల్లి: గ్రామజ్యోతి కమటీ సభ్యులు గ్రామ సమగ్రాభివృద్ధికి పాటుపడాలని శిక్షకురాలు బండారు రాంమ్మోహన్‌రావు, జయప్రకాశ్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామజ్యోతి ఫంక్షనల్ కమిటీ సభ్యులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాభివృద్ధికి ఏర్పాటు చేసిన కమిటీలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం తాగు నీరు, పారిశుద్ధ్యం, విద్యా, వైద్య, ఆరోగ్య తదితర అంశాలపై కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు వెంకటాచారి, పంచాయతీ కార్యదర్శి నర్సింహులు, అంగన్‌వాడీలు పారిజాత, సునీత తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాంమ్మోహన్‌రావు

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

ప్రభుత్వవిప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి

రూ. 4. 56 లక్షల సీఎం రిలీఫ్‌ఫండ్ ఎల్‌వోసీ అందజేత

మోటకొండూర్: ఆలేరు నియోజక వర్గంలోని పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటున్న టీఆర్‌ఎస్వీ నియోజక వర్గం కార్యదర్శి పన్నీరు భరత్, ముత్తిరెడ్డి గూడెం టీఆర్‌ఎస్ యూత్ విభాగం గ్రామశాఖ ఉపాధ్యక్షుడు ఆడెపు మహేశ్, టీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగరబోయిన రమేశ్‌లు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలు కావడం చాలా బాధాకరం. అయినా అధైర్య పడొద్దు. టీఆర్‌ఎస్ అండగా ఉంటుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి భరోసా నిచ్చారు. గత డిసెంబర్ 17న భువనగిరి మండలం వీరవెల్లి స్టేజి వద్ద ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టడం పన్నీరు భరత్, మహేశ్‌లకు తీవ్ర గాయాలైన విషయం విదితమే. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి వెంటనే వారిని మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ యశోద దవాఖానలో చేర్పించారు. నాటి నుంచి ప్రభుత్వ విప్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి చికిత్స చేయిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం వారిని పరామర్శించారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద మహేశ్ కు రూ. 2. 56 లక్షలు, పన్నీరు భరత్‌కు రూ. 2 లక్షలు కలిపి మొత్తం రూ. 4. 56 లక్షల ఎల్‌వోసీ దవాఖానకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. భరత్, మహేశ్ కు తీవ్రగాయాలైన విషయం తెలిసిన వెంటనే అప్రమత్తమయ్యామన్నారు. భరత్ పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందని, తన కాళ్లు తీసివేయాల్సి వస్తుందని తెలిసిందన్నారు. ఎంత ఖర్చైనా పర్వాలేదు కాళ్లు తీయకూడదని వైద్యులకు తెలిపామన్నారు. భగవంతుడి దయ వల్ల ఆపరేషన్ సక్సెస్ అయి భరత్ ప్రమాదం నుంచి బయటపడ్డాడని తెలిపారు. రాజకీయ అవసరాల కోసం ఫొటోలకు పోజులిచ్చే సంస్కృతి టీఆర్‌ఎస్‌ది కాదని తెలిపారు. ప్రతి కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా జాగ్రతలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పార్టీ శ్రేణులకు సూచించారు. సాధారణ కార్యకర్తలపై సునీతా మహేందర్‌రెడ్డి తీసుకుంటున్న చొరవను చూసి వైద్యసిబ్బంది అభినందించారు.



టీఆర్‌ఎస్ యూత్ నాయకుడు మహేశ్‌ను పరామర్శిస్తున్న ప్రభుత్వ విప్



కంటతడి పెడుతున్న టీఆర్‌ఎస్వీ నాయకుడు భరత్‌ను ఓదార్చుతున్న గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

సమన్వయంతో పనిచేయాలి



ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : పాత కొత్తల మేలు కలయికతో నాయకులంతా సమన్వయంతో పనిచేయండి... నిర్మాణ పరంగా ఎక్కడ ఇబ్బందులు ఉండొద్దు...స్ఫూర్తితో పనిచేయాలని సీఎం, టీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. టీఆర్‌ఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల నాయకులు మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వచ్చిన కొత్త వారికి స్వాగతం పలుకుతూ పాతవారు సమన్వయంతో ముందుకు సాగాలని నేతలకు సూచించారు. ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లాకు సీనియర్ మంత్రి ఉమామాధవరెడ్డి టీఆర్‌ఎస్‌లో చేరారు. నల్గొండ నుంచి కంచర్ల భూపాల్‌రెడ్డి చేరారు. అందరిని సమన్వయం చేయడం కోసం సమావేశం పెట్టుకుందాం. ఉమ్మడిగా కలిసి నిర్ణయాలు తీసుకుని పార్టీ అభివృద్ధిలో మమేకం కావాలన్నారు. అంతా మేలు జరుగుతుందని సీఎం చెప్పారు. సీఎం కలిసిన వారిలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, శాసన మండలి వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్, ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, గాదరి కిశోర్, వేముల వీరేశం, రవీందర్, అటవీ శాఖ చైర్మన్ బండ దామోదర్‌రెడ్డి, హుజూర్‌నగర్ ఇన్‌చార్జి కాసోజు శంకరమ్మ, ఎమ్మెల్సీలు పూల రవీందర్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, నాయకులు కంచర్ల భూపాల్‌రెడ్డి, ఎలిమినేటి ఉమామాధవరెడ్డి ఉన్నారు.



భువనగిరి టౌన్ : సీఎం కేసీఆర్‌ను మంగళవారం ప్రగతిభవన్‌లో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కలిశారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సబ్‌స్టేషన్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

ఆత్మకూరు(ఎం): విద్యుత్ ఉద్యోగులకు సీఎం కేసీఆర్ నూతన సంవత్సరం కానుకగా ఇంక్రిమెంట్లు పెంచడంతో మంగళవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మండలంలోని విద్యుత్ ఉద్యోగులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం విద్యుత్ కార్మికుల సంఘం డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బిర్జాల సోమరాజు ముఖ్యమంత్రి విద్యుత్ ఉద్యోగుల శ్రమను గుర్తించి ఇంక్రిమెంట్లు పెంచడంతో పాటు రైతులతో పాటు ఇతర అవసరాల కోసం 24 గంటల విద్యుత్‌ను అందివ్వడం సంతోషకరమన్నారు. రైతులందరు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలిగించి ఆన్‌ఆఫ్ స్టార్టర్లను ఏర్పాటుచేసుకోవాలని కోరారు. విద్యుత్ లైన్‌మెన్‌లు రామాచారి, సాయిలు, ఏఎల్‌ఎంలు భాస్కర్, హరిబాబు, రాజు, సంతు, జలెందర్, శాంతి పాల్గొన్నారు.

ఆలేరు రూరల్: రైతుల పాలిటి దేవుడు సీఎం కేసీఆర్ అని టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఆకవరం మోహన్‌రావ్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కోటగిరి పాండరీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. రాబోయే రోజుల్లో గంధమల్ల ప్రాజెక్ట్ ద్వారా ఆలేరు ప్రాంతానికి సాగునీరు రావడం ఖాయమన్నారు. ఎంపీపీ కాసగల్ల అనసూయ, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాదర్, వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య, టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొటగిరి అంజనేయులు, యువజన నాయకులు దూడం మధు, మైనార్టీ జిల్లా నాయకులు ఎండి మదార్, జనగాం వెంకట్ పాపిరెడ్డి, జూకంటి శంకర్, శోభన్ బాబు, గంపల విజయ్, చెక్కిల్ల మోహన్, మైదం రంగయ్య, ఫయాజ్, కూళ్ల వెంకటేశ్ ఉన్నారు.



ఆలేరులో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సహాయం చేయడమే సమాజసేవ

సంస్థాన్‌నారాయణపురం: ఇతరులకు కావలసిన సహాయసహకారాలు అందించడమే సమాజసేవ అని ఏఐసీసీ సభ్యురాలు మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పాల్వాయి స్రవంతి అన్నారు.మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన మానవత్వం సేవా ట్రస్టు ఆధ్వర్యంలో వృద్ధులకు మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ట్రస్టు నిర్వాహకుడు గట్టు శంకర్ మానవ సేవ చేయాలని తలచి మొదట చౌటుప్పల్ నందు అమ్మానాన్న ఆశ్రమం ఏర్పాటు చేసి అనాథలకు నేడు ఆశ్రమం కల్పించడం అభినందించాల్సిన విషయం అన్నారు.సమాజసేవను విస్తరింప చేయాలని తన సొంత గ్రామంలో ట్రస్టును ఏర్పాటు చేశారన్నారు.గ్రామంలో మహిళలకు రెండు కుట్టుమిషన్‌లను,గోవర్ధన్‌రెడ్డి పేరుమీద చిన్నారులకు పార్కును ఏర్పాటు చేస్తామన్నారు.అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయం వద్ద పారిజాత మొక్కను నాటి నీరు పోశారు.కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్, సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, ఎంపీటీసీ వడ్డేపల్లి గోపమ్మ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎండీ నయీం షరీఫ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మల్లయ్య, పాశం సంజయ్‌బాబు, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంది నరేశ్‌యాదవ్, మందుగుల బాలకృష్ణ, రత్తిపల్లి యాదయ్య,ఎర్రోల్ల కృష్ణ, లక్ష్మయ్య, ట్రస్టు సభ్యులు గిరి, గణేశ్, నరేందర్, రహీం షరీఫ్, రాచకొండ రమేశ్, సాయికుమార్ పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న పాల్వాయి స్రవంతి

కాంగ్రెస్ అధిష్ఠానంపై పూర్తి నమ్మకం ఉన్నది

సంస్థాన్‌నారాయణపురం: ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే అధిష్ఠానంపై పూర్తి నమ్మకం తనకున్నదని ఏఐసీసీ సభ్యురాలు మునుగోడు ఇన్‌చార్జి పాల్వాయి స్రవంతి అన్నారు. మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ రాజగోపాలరెడ్డి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జిని గుర్తించడంలేదని అనడం ఆయన వ్యక్తిగత అభిప్రాయమన్నారు. పార్టీ అధిష్ఠానం నుంచి మాకు అన్నివిధాల అనుకూల ఆదేశాలున్నాయన్నారు.కార్యక్రమంలో నాయకులు గుండు మల్లయ్య,పాశం సంజయ్‌బాబు,నయీం షరీఫ్,నరేశ్‌యాదవ్,బడేసాబ్, ప్రజ్ఞానాయక్ పాల్గొన్నారు.

Find the value of 13_{c_r}?

For Feedback...
vijetha.nt@gmail.com



10th Class MATHS SPECIAL

BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots \ldots\ldots nc_r x^{x-2}\cdot a^2 + \cdots . + n_{c_n a^2}$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r} x^{n-r} a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots + (-1)^r x^r + \ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots\ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots + (-1)^r (r+1)x^r \ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots (r+1)x^2 + \ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)\frac{p}{q} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots \infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots \frac{(-1)^r p(p-q)}{r!}\ldots\ldots\frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\infty$

(iii) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots, \infty$

(iv) $(1+x)\frac{-p}{q} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots, + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots \infty$

2 Marks

1) If 22_{cr} is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$, Find the value of 13_{cr}

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $n_{c_{\frac{n}{2}}}$]

i.e., $22c = 22_{cr}$

$\frac{22^{11}}{2_1}$

$22\,c_{11} = 22_{cr}$

$[n_{c_r} = n_{c_s}$ then $[r = s]]$ $\boxed{11 = r}$

∴ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times 12^6}{2_1\times 1} = 78$

Value of $13_{c_{11}} = 78$

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times 9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)^{\frac{-2}{3}} = 2^{\frac{-2}{3}}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

∴ $\left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

∴ For $x \in \left(-\frac{2}{3},\frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7}-2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7}-2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{t_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5}+\frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1x + C_2x^2 + \ldots + C_nx^n$

Put $x = 2$

$(1+2)^n = C_0 + C_1 2 + C_2 2^2 + \ldots\ldots + C_n 2^n$

∴ $C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots + 2nC_n = 3^n$



7) If $(1+x+x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots\ldots + a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots\ldots + a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots\ldots + a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots\ldots + a_{2n\to}\ldots\ldots\ldots\ldots$ (2)

Put $x = -1$ in equation (1) we get

$1 = a_0 - a_1 - a_3 + \ldots\ldots + a_{2n}\ldots\ldots\ldots$ (3)

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots . + a_{2n})$

$\therefore a_0 + a_2 + \cdots . + a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when 2^{2013} is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503}\cdot 2$

$= (17-1)^n \cdot 2$ where n = 503

$= ({}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} \ldots\ldots + {}^nC_{n-1} 17 - 1)\cdot 2$

$= 2[{}^nC_0 17^n - {}^nC_1 17^{n-1} + {}^nC_2 17^{n-2} - \ldots\ldots + {}^nC_{n-1}17) - 2$

$= 17[2({}^nC_0\cdot 17^{n-1} - {}^nC_1 17^{n-2}\ldots\ldots + {}^nC_{n-1} 17)] - 2$

= 17q - 2 where q is integer

= 17q - 17 + 17 - 2 = 17 (q - 1) + 15

∴ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{C_r} Now the coefficient of $(2r+4)^{th}$ term $21\,C_{2r}+3$. Now the coefficient of $(3r+4)^{th}$ term $21\,C_{3r}+3$ given coefficient are casual

→ ${}^{21}C_{22} = 21\,C_{3r} + 3$

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 ∴ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^3} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots \ldots\ldots\ldots \infty$

R.H.S is compared with $1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 + q = 5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \to x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots (1+x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{3}{11} + x = \left(1 - \frac{2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\to 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\to 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\to 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \to x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-P}{q}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\to (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \to 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\to x^2 + 2x = \frac{5}{3} - 1 \to x^2 + 2x = \frac{2}{3}$

$\to 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\to x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-D}{q}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_{r+1}, a_3 = {}^nC_{r+1}, a_4 = {}^nC_{r+2}$

$LHS = \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

K. Kumar
Sr. Faculty,
Hyd
94929 56214



$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

$R.H.S = \frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nC_{r+1}}{{}^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2^{nd} and 4^{th} terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r a^{n-r} x^x$

2^{nd} term = $T_2 = T_{1+1} = {}^nC_1 a^{(n-1)} x^x = 240$ ....(1)

3^{rd} term = $T_3 = T_{2+1} = {}^nC_2 (a)^{n-2}(x)^2 = 720$ ....(2)

4^{th} term = $T_4 = T_{3-1} = {}^nC_3 (a)^{n-3}(x)^3 = 1080$ ....(3)

Now $\frac{(ii)}{(i)} \to \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\to \frac{n-1}{2}\times a^{-1}\times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{x}{a}\right) = 3$

$\to \frac{x}{a} = \frac{6}{n-1}\ldots(iv).\ \frac{{}^nC_r}{{}^nC_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{{}^nC_3 a^{n-3}}{{}^nC_2 a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3}\times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right]\times\left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)}\ldots\ldots(v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

$From\ (iv)\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2}\ldots(vi)$

Substitute x values in equally (i)

$S_{c_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute $a = 2$ in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r^{th}, $(r+1)^{th}$ and $(r+2)^{nd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r+1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{c_r}}{n_{c_{r-1}}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers

17. సర్కారియా కమిషన్

- ✔ కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం

- ✔ 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి

- ✔ నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ట్రాల మధ్య సమన్వాయం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం

- ✔ ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూలన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. **ప్రధాన మంత్రి నియామకం**
- ✔ లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. **కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?**
- ✔ కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. **మంత్రమండలి అర్హతలు**
- ✔ మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. **సమష్టి బాధ్యత అంటే ఏమిటి?**
- ✔ పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమైనదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. **కోరం అంటే?**
- ✔ సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. **సమావేశాలు**
- ✔ పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి–మార్చి – బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్–డిసెంబర్ – శీతాకాల సమావేశాలు
  3) జూలై–ఆగస్టు – వర్షాకాల సమావేశాలు

7. **స్పీకర్**
- ✔ స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93–97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. **రాజ్యసభ నిర్మాణం**
- ✔ నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. **లోక్‌సభ నిర్మాణం**
- ✔ ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. **లోక్‌సభ సభ్యుల అర్హతలు**
- ✔ లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. **రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?**
  1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.



  2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. **సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?**
- ✔ సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. **కోర్ట్ ఆఫ్ రికార్డ్**
- ✔ దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచేస్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబడతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL
Sr. CIVICS

14. **న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?**
- ✔ న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టివేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. **హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు**
- ✔ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పని చేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. **హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?**
  1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
  2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
  3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. **హైకోర్టు**
- ✔ రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. 214–231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. **గవర్నర్ నియామకం గురించి రాయండి?**
- ✔ రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాను పాటిస్తారు.

2. **గవర్నర్ వివేచణాధికారాలు?**
  1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
  2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
  3) శాసనసభను రద్దుచేయడం
  4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. **రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ**
- ✔ రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. **గవర్నర్ శాసననిర్మాణ అధికారాలు ఏవేనా రెండు రాయండి.**
  1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
  2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.

5. **ముఖ్యమంత్రి**
- ✔ రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. **రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?**
  1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
  3) రాష్ట్రమంత్రులు

7. **విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?**
- ✔ విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ట్రానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్టంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. **విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?**
- ✔ విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.

ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా



  2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
  3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
  4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. **శాసనసభ స్పీకర్**
- ✔ శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. **శాసనమండలి/విధాన పరిషత్తు**
- ✔ విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ట్రాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్ర ప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. **విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?**
  1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
  2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. **విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?**
  1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
  2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
  3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
  4) 1/12వ వంతు పట్టభద్రులు
  5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. **కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?**
- ✔ జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి.
  ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. **రాష్ట్ర జాబితా**
- ✔ ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధికారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. **ఉమ్మడి జాబితా**
- ✔ ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. **అవశిష్ట అంశాలు**
- ✔ అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.

వర్షాధార ప్రాంతాల్లో సబ్సిడీ రుణాలు



గ్రామసభలో మాట్లాడుతున్న యాదగిరిగుట్ట ఏడీఏ పద్మావతి

బొమ్మలరామారం: వర్షాధార ప్రాంతాల్లో వ్యవసాయదారులు నష్టపోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని ఏడీఏ డి.పద్మావతి అన్నారు. మండలంలోని తిమ్మాపూర్‌లో మంగళవారం 'వర్షాధారిత ప్రాంత అభివృద్ధి పథకం'పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయం ప్రధానంగా వర్షంపై ఆధారపడి ఉంటుందన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో నష్టపోకుండా రైతులు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగా ఉద్యానవన, పంశువర్థక శాఖల ఆధ్వర్యంలో ఆరుతడి పంటలు, పశుపోషణను ప్రోత్సహిస్తాన్నారు. ఆరుతడి పంటలు, పందిరి విధానంలో కూరగాయల సాగు, కోళ్లు, గొర్రెలు, బర్రెల పోషణకు రైతులకు 50 శాతం సబ్సిడీపై రుణాలు అందజేస్తారని తెలిపారు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50శాతం చొప్పున నిధులు కేటాయిస్తారన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ఉపేందర్, ఎంపీటీసీ నీలిమవెంకటేశ్‌గౌడ్, మండల వ్యవసాయాధికారి కె.లింగస్వామి, ఏఈవోలు కె.నారాయణ, మెహరున్నీసాబేగం, శ్రవణ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షలు



మంత్రి హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మోహన్‌రావు

ఆలేరు రూరల్: రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖా మంత్రి తన్నీరు హరీశ్‌రావును టీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆకవరం మోహన్‌రావు ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోటగిరి ఆంజనేయులు, నాయకులు దూడం మధు, ఎండీ మదార్ తదితరులు మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి పద్మారావుకు శుభాకాంక్షలు



మంత్రి పద్మారావును కలిసిన గౌడసంఘం నాయకులు

ఆలేరు రూరల్: మండలంలోని కొలనుపాకకు చెందిన గౌడ సంఘం నాయకులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి టి.పద్మారావును మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. మంత్రిని కలిసినవారిలో దూడల బాగులు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బొమ్మలరామారం: మర్యాల గ్రామంలోని 11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు నేడు ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సదయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్లో మరమ్మతుల నేపథ్యంలో మండలంలోని మర్యాల, చౌదర్‌పల్లి, మాచన్‌పల్లి, పిల్లిగుండ్ల తండా, నాయకుని తండా, కాంద్లకుంట తండా, భువనగిరి మండలంలోని వడపర్తి, మన్నెవారిపంపు తదితర గ్రామాలకు కరెంటు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

చిన్న మేడారంలో ప్రత్యేక పూజలు



వన దేవతల గద్దెల వద్ద పూజలు చేస్తున్న నిర్వాహకులు

రాజాపేట: మండలంలోని కుర్రారం, బూర్గుపల్లి శివారులో ఉన్న చిన్న మేడారం గద్దెల వద్ద నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మక్క సారక్కలకు ఎదురు పున్నమి పూజలు నిర్వహించి, పసుపు, కుంకుమ, గాజులు సమర్పించారు. ఈ నెల 31 నుంచి మూడు రోజుల పాటు చిన్న మేడారం జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు పడకుండా సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ పూజారి చింతల ఐలమ్మ అంజయ్య, సత్తయ్య, తిరుపతమ్మ, సంపత్ నర్సయ్య, మహేశ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధిపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న బొట్ల యాదయ్య

మోటకొండూర్: గ్రామ పంచాయతీ అభివృద్ధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) ఉమ్మడి మండలాల శిక్షణాధికారి బొట్ల యాదయ్య తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం మహిళా సంఘాలు, ఐకేపీలను ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్యం, పౌష్టికాహరం, పారిశుద్ధ్యం, వాటర్‌షెడ్, సౌరశక్తి, సహజ వనరుల పరిరక్షణ, స్వచ్ఛ భారత్, లింగ సమానత్వంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, కొంతం మోహన్‌రెడ్డి, సీసీ మల్లేష్, కారోబార్ రఘునాథరాజు, వీవోఏలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు భాస్కర్ జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీఆర్‌ఎస్ నాయకులు

తుర్కపల్లి: టీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు కానుగంటి భాస్కర్ యాదవ్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో టీఆర్‌ఎస్, టీఆర్‌ఎస్వీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్‌చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ జిల్లా ఇన్‌చార్జి గదరాజు చందు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, టీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి ర్యాకల రమేశ్ యాదవ్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొమిరిశెట్టి నర్సింహులు, జక్కుల వెంకటేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాంసాని సత్యనారాయణ, భిక్షపతి, విఠల్‌రెడ్డి, బీకు నాయక్, మహేశ్, అనీల్, శ్రీకాంత్, కనకరాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు

ntnews.com ntyadadri.com

నేడు ఉచిత వైద్య శిబిరం

ఆత్మకూరు(ఎం): మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులకు నేడు మండల పరిషత్ కార్యాలయంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో జి.అంబాబాయి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో ఫిజియోథెరపీతో పాటు పలురకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణపై ఉద్యమిస్తాం



రాజాపేటలో మాట్లాడుతున్న వీరస్వామి

రాజాపేట: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని తెలంగాణ మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు డప్పు వీరస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణ బిల్లు అమలును కోరుతూ ఈ నెల 7న రెవెన్యూ డివిజన్ కార్యాలయాల వద్ద, 8న నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు మోత్కుపల్లి నవీన్‌కుమార్, డప్పు చిన్న, భరత్, కర్ణకర్, భూపతి, రమేశ్, మహేశ్, ప్రవీణ్, రాజు, బాలరాజు, ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు

మార్కెట్ సమాచారం

కూరగాయల ధరలు

టమాట	₹10	దోసకాయ	₹15
వంకాయ	₹24	ఆలుగడ్డ	₹26
బెండ	₹36	చిక్కుడు	₹46
పచ్చిమిర్చి	₹45	క్యారెట్	₹40
బీరకాయ	₹40	కీరదోసకాయ	₹32
కాకరకాయ	₹35	బీట్‌రూట్	₹35
దొండకాయ	₹24	క్యాప్సికం	₹34
గోకరకాయ	₹32	బీన్స్	₹45
క్యాబేజి	₹32	ఉల్లిగడ్డ	₹40
ఆనక్కాయ(1)	₹10	చామగడ్డ	₹30

చేపలు		నాటుకోడి	₹240
బొచ్చె, రవ్వ	₹150	**గుడ్లు**	
కొర్రమీను	₹450	గుడ్డు	₹5.00
బురదమట్టలు	₹250	డజన్‌కు	₹56
చికెన్		**మటన్**	
లైవ్ కోడి	₹115	మేక	₹500
బోన్‌లెస్	₹235	పొట్టేల్	₹550
స్కిన్‌లెస్	₹196	బోటి	₹250

సినిమాలు

లక్ష్మి: (యాదగిరిగుట్ట) : MCA (మిడిల్ క్లాస్ అబ్బాయ్)

గ్యాస్ సమాచారం

ఆలేరు రూరల్... జనవరి 1న బుక్ చేసుకున్న భారత్ గ్యాస్ వినియోగదారులకు మంగళవారం సిలిండర్లు సరఫరా చేస్తారు. వివరాల కోసం, ఆన్‌లైన్ నెంబర్ 9440156789. ల్యాండ్‌లైన్ నెంబర్ 08685-281111.సెల్ నెంబర్ 8465045678.

- **ఆత్మకూర్(ఎం)...** మండలంలో వినియోగదారులకు మంగళవారం సిలిండర్లు ఇస్తారు. ఆన్‌లైన్ నెంబర్ :9440156789. ల్యాండ్ లైన్ నెంబర్ : 086 94-287267.
- **తుర్కపల్లిలో...** శ్రీ వైష్ణవి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ సిలిండర్లను అందజేస్తారు. నూతన కనెక్షన్ల కోసం సంప్రదించాల్సిన నెంబర్లు 9550195232, 9912305419.
- **రాజాపేటలో...** మండల వినియోగదారులకు మంగళవారం సిలిండర్లు ఇస్తారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 08685248248.

– ఆలేరు రూరల్



యాదాద్రిలో నేడు..

- యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని ఉదయం 4.00 గంటలకు తెరుస్తారు.
- ఉదయం 4.00 గంటల నుంచి 4.30 వరకు సుప్రభాత సేవ నిర్వహిస్తారు.
- ఉదయం 4.30 గంటల నుంచి 5.00 వరకు బిందెతీర్థం-ఆరాధన..
- ఉదయం 5.00 గంటల నుంచి 5.30 వరకు బాలబోగం(ఆరగింపు)..
- ఉదయం 5.30 గంటల నుంచి 7.30 వరకు సర్వ దర్శనాలు..
- ఉదయం 7.30 గంటల నుంచి 8.15 వరకు నిజాభిషేకం..
- ఉదయం 8.15 నుంచి 8.45 వరకు సహస్రనామార్చన..
- ఉదయం 8.45 నుంచి మధ్యాహ్నం 12.00 వరకు సర్వదర్శనములు..
- మధ్యాహ్నం 12.00 నుంచి 12.30 వరకు మహారాజబోగం(ఆరగింపు)..
- మధ్యాహ్నం 12.30 నుంచి 3.00 వరకు సర్వదర్శనాలు..
- మధ్యాహ్నం 3.00 నుంచి 4.00 వరకు ద్వారబంధనం..
- సాయంత్రం 4.00 నుంచి 5.00 వరకు ప్రత్యేక దర్శనాలు..
- సాయంత్రం 5.00 నుంచి 7.00 వరకు సర్వ దర్శనాలు..
- రాత్రి 7.00 నుంచి 7.30 వరకు తిరువారాధన..
- రాత్రి 7.30 నుంచి 8.15 వరకు సహస్రనామార్చన..
- రాత్రి 8.15 నుంచి 9.00 వరకు సర్వదర్శనాలు..
- రాత్రి 9.00 నుంచి 9.30 వరకు మహానివేదన(ఆరగింపు)..
- రాత్రి 9.30 నుంచి 9.45 వరకు శయనోత్సవం అనంతరం ద్వారబంధనం..

పాతగుట్టలో..

- ఉదయం 5 గంటలకు సుప్రభాతం..
- 5.30 గంటలకు ఆరాధన, బిందె తీర్థం..
- 6.15 గంటలకు బాలబోగము..
- 6.45 గంటలకు సర్వదర్శనాలు..
- 8 గంటలకు నిజాఅభిషేకం..
- 8.30 గంటలకు సహస్రనామార్చన..
- 9 గంటలకు సర్వదర్శనాలు..
- మధ్యాహ్నం 12 గంటలకు మహారాజబోగం..
- 12.30 గంటలకు సర్వదర్శనాలు..
- మ. ఒంటిగంటకు ద్వారబంధనము..
- 2 -3 గంటల వరకు ప్రత్యేక దర్శనాలు..
- 3 గంటల నుంచి సర్వ దర్శనాలు..
- 5.30 గంటలకు అలంకార సేవోత్సవం ..
- 6.45 గంటలకు ఆరాధన, సహస్రనామార్చన ..
- 7.30 గంటలకు నివేదన..
- 8 గంటలకు ద్వార బంధనము ..

– యాదగిరిగుట్ట టౌన్

మత్స్యగిరి గుట్టలో..



- వలిగొండ మండలం వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ..
- 6.00 గంటలకు స్వామి నిజాభిషేకం..
- 7 గంటలకు అర్చన కార్యక్రమాలు..
- 8.30 గంటలకు తీర్థగోష్టి..
- 9 గంటలకు దర్శనం, అర్చనలు ఆరంభం..
- 12గంటలకు మహానైవేద్యం ..
- 5గంటలకు విష్ణు సహస్ర నామ పారాయణము,
- 5.30 గంటలకు నైవేద్యం,తీర్థగోష్టి..
- 6.00 గంటలకు ద్వార బంధనాలు..

– వలిగొండ

యాదాద్రిలో ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు

108 తమలపాకులు, సిందూరంతో ప్రత్యేక అలంకరణ

యాదగిరిగుట్ట టౌన్ : యాదాద్రి ఆలయంలోని మంగళవారం శ్రీఆంజనేయస్వామి వారికి 108 తమలపాకులతో ఘనంగా ఆకు పూజ నిర్వహించారు. స్వామి వారికి ఇష్టమైన బూరెలు, అరటి పళ్లు నైవేద్యంగా సమర్పించారు. ఆకుపూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. పుష్కరిణి, కల్యాణ కట్ట, ప్రసాదాల విక్రయశాల, ఆలయ తిరువీధులు భక్తులతో సందడిగా మారాయి. ఉదయం విష్ణు పుష్కరిణిలో స్నానమాచరించిన భక్తులు క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్దనీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఉపాలయంలో శివుడికి అభిషేకం, అర్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. పాత లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. రద్దీ కారణంగా కొండపైకి వాహనాలను అనుమతి నిరాకరించిన పోలీసులు భక్తుల సౌకర్యార్థం కొండ కింద తులసీ వనంలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. భక్తుల సందడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పట్టణ పోలీసుల బృందం ప్రత్యేక చర్యలు చేపట్టారు.



ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న అర్చకులు



ధర్మదర్శనం క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు



దీపారధన చేసి శ్రీవారికి నమస్కరిస్తున్న భక్తురాలు

అక్రమ వెంచర్ల

యజమానులపై చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్ రూరల్ : మండలవ్యాప్తంగా వెలుస్తున్న అక్రమ వెంచర్ల యజమానులపై తగినచర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనితారామచంద్రన్‌కు మంగళవారం ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు. హెచ్ఎండీఏ అనుమతి ఉంటేనే రిజిస్ట్రేషన్లు చేసేవిధంగా సబ్‌రిజిస్ట్రార్‌కు ఆదేశాలు జారీచేయాలని వినతిలో ఆయన కోరారు.ఆయన వెంట వైస్ఎంపీపీ కాయితీ రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ బూర్గు కృష్ణారెడ్డి, కొండ యాదగిరి, బాతరాజు సత్యం ఉన్నారు.



కలెక్టర్ అనితారామచంద్రన్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీటీసీలు

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

అడ్డగూడూరు:గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని గ్రామజ్యోతి అనుబంధ కమిటీల శిక్షకుడు టి.మనోహరాచారి అన్నారు.మండలంలోని వెల్దేవి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళావారం అనుబంధ కమిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పారిశుధ్యంపై ఎప్పటికప్పుడు స్పందించాలాన్నారు.గ్రామంలో తాగునీరు, మురుగుకాల్వలు, వీధిలైట్లు సమస్యలను పాలక వర్గం దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. సర్పంచ్ తీపిరెడ్డి నాగలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి వెంకట్‌రెడ్డి,గ్రామజ్యోతి శిక్షకురాలు చాడ మంజుల గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మోత్కూరు : మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1995-96 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం బుధవారం జీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరుగనుందని బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ హన్మకొండ శ్రీనివాసచారి, కో కన్వీనర్ గనగాని ఇందిర తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పాఠశాలలో ఉదయం 10.30 గంటలకు జరుగనున్న సమావేశానికి హాజరుకావాలని కోరారు. పాఠశాలలో విద్యాబోధన చేసిన 20 మంది ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు తెలిపారు.

ఉచిత శిక్షణకేంద్రం ప్రారంభం

చౌటుప్పల్ రూరల్ : ఈనెల 3న మండల కేంద్రంలో పోటీపరీక్షల ఉచిత శిక్షణకేంద్రంను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు యు.మల్లేశ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆసరాఫౌండేషన్ సహకారంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు,నారాయణపురం జడ్పీటీసీ బొల్ల శివశంకర్ పాల్గొంటారని ఆయన చెప్పారు.


గ్రామదేవతల పండుగలు

సాంస్కృతి సంప్రదాయాలకు నిలయం

చౌటుప్పల్ రూరల్ : గ్రామీణ దేవతల పండుగలు తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు నిలయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎల్లగిరి గ్రామంలో నిర్వహించిన ఎల్లమ్మ పండుగ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రంలో ఈ పండుగలకు చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచ్ రిక్కల సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బాలగోని నర్సమ్మ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కొత్త పర్వతాలు యాదవ్, నాయకులు కందకట్ల వెంకట్‌రాంరెడ్డి,కంది లక్ష్మారెడ్డి, రిక్కల సత్తిరెడ్డి,భాస్కర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, పోలెపల్లి లక్ష్మయ్య, బాలగోని లింగస్వామి పాల్గొన్నారు.

అమ్మవారి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

అమ్మవారి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దండుమల్కాపురం శ్రీ ఆందోళ్‌మైసమ్మ దేవస్థానం రూపొందించిన నూతన క్యాలెండర్ ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలన్నారు. దేవాలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ జింకల కృష్ణాముదిరాజ్, ఈవో చిట్టెడి వెంకట్‌రెడ్డి, చౌటుప్పల్ శాఖ గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, ధర్మకర్తలు జొన్నగంటి గోపాల్, కలగోని శ్రీధర్‌గౌడ్, నార్లకొండ మాసయ్య, రాచర్ల వెంకటేశం, మహంకాళి లక్ష్మయ్య, అత్తాపురం శారద, భక్తులు అత్తాపురం భూపాల్‌రెడ్డి, దోనూరి దాన్‌రెడ్డి, ఈ.హరిప్రసాద్, శివరాజ్, జంగయ్య, రమేశ్ పాల్గొన్నారు.



నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

సంస్థాన్‌నారాయణపురం: నూతన ఆంగ్ల సంవత్సరం 2018 పురస్కరించుకొని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కరంటోతు జగ్రాం మంగళవారం శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.అంతకు ముందు చైర్మన్ జగ్రాంను బంజర సంఘం నాయకులు సన్మానించారు.కార్యక్రమంలో బంజారా సంక్షేమ సంఘం నాయకులు మెగావత్ పాండు, బిక్య, బిల్య, దిన్య, శక్రు పాల్గొన్నారు.



ఎల్లగిరిలోని ఎల్లమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న చైర్మన్ జగ్రాం

ఫుల్ కరెంట్

- 24 గంటల విద్యుత్ సరఫరా
- అన్నదాతలకు అద్భుత వరం..
- జిల్లాలో 89, 000 వేల వ్యవసాయ కనెక్షన్లు
- స్వచ్ఛందంగా ఆటోమెటిక్ స్టార్టర్ల తొలగింపు
- నిరంతర విద్యుత్‌తో రైతుల ఆనందం
- అన్నదాతలకు ప్రభుత్వం నూతన సంవత్సర కానుక
- సీఎం కేసీఆర్ చిత్రపటాలకు రైతుల క్షీరాభిషేకాలు



ఆత్మకూరు(ఎం)లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : దేశంలో ఏ రాష్ట్రంలో అమలుకాని విధంగా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరాను ప్రారంభించింది. దీంతో జిల్లాలోని రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనున్నది. జిల్లావ్యాప్తంగా ఎక్కువమంది వ్యవసాయంపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. వానాకాలం, యాసంగి పంటలను సాగుచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. సమైక్య రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్ కొరత కారణంగా రైతులకు ఉపాధి కరువయ్యేది. కనీసం మూడు, నాలుగు గంటలు కూడా విద్యుత్ సరఫరా ఉండేది కాదు. దీంతో వేసిన పంటలు ఎండిపోయి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేవారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటోంది. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు 24 గంటల మెరుగైన విద్యుత్ సరఫరాను ప్రారంభించింది. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సీఎం చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేస్తున్నారు. జిల్లా రైతులు యాసంగిలో వేరుశనగ, జొన్న తదితర పంటలను సాగు చేస్తారు. వానాకాలం వేసిన పత్తితో పాటు యాసంగి పంటలకు కరెంట్ మోటర్లు, బోర్ల ద్వారా నీటిని అందిస్తారు. జిల్లావ్యాప్తంగా 89, 000 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా వీటికి రోజుకు ఒక మిలియన్ యూనిట్ విద్యుత్ వినియోగమవుతున్నది. ఇంతకాలం వ్యవసాయ రంగానికి తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా కాగా.. ప్రభుత్వం ఈనెల 1 నుంచి కొత్త సంవత్సరం కానుకగా రైతులకు 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తోంది. అధికారులు పక్కా ప్రణాళికలు తయారు చేసి విజయవంతంగా అమలు చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న నేపథ్యంలో రైతులకు ఆటోమెటిక్ స్టార్టర్ల అవసరముండదు. ఆ స్టార్టర్లను తీసివేయాలంటూ విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికే రైతులకు అవగాహన కల్పించారు. నిరంతరం కరెంట్ సరఫరా అవుతుండడంతో రైతులు తమకు అవసరమైన సమయంలో పంటలకు నీరు అందించుకునే అవకాశం ఉంటుందని, దీంతో రైతులు స్వయంగా ఆటోమెటిక్ స్టార్టర్లను తీసివేస్తున్నారని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రైతులు మంచి కెపాసిటర్లు పెట్టుకోవాలని, వీటితో వోల్టేజీ సమస్యను నివారించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా రైతులు, టీఆర్ఎస్ నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

రూ. 50 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం



జిల్లాలో నిరంతర విద్యుత్ ఇవ్వడానికి ప్రభుత్వం రూ. 50 కోట్లు ఖర్చు చేసింది. సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సర్క్యూట్ బ్రేకర్స్, పవర్ ట్రాన్స్‌మిషన్ చేసేందుకు అవసరమయ్యే వైర్లను అమర్చడం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయడం వల్ల రైతులకు నిరంతర విద్యుత్ ఇవ్వగలిగే పరిస్థితులు కలిగించాం. రైతుల కండ్లల్లో ఆనందం చూడటం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకున్నది. విద్యుత్ ఉద్యోగులు ఎంతో శ్రమించి పనిచేయడం వల్ల మేలు జరిగింది.

– పి.వెంకన్న, ఎస్ఈ, భువనగిరి

24 గంటల కరెంట్ సరఫరా



దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత కరెంట్‌ను ప్రభుత్వం సరఫరా చేస్తూ రైతుల సంక్షేమానికి పాటుపడుతున్నది. 24 గంటల కరెంట్‌తో పడావు పడ్డ భూములు కూడా పచ్చదనంగా మారనున్నాయి. గత ప్రభుత్వాలు కరెంట్‌ను అడిగితే కాల్చి చంపారు...నేటి ప్రభుత్వం వద్దన్నా 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నది.

–యాస ఇంద్రారెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల కో ఆర్డినేటర్, ఆత్మకూరు(ఎం)

సీఎం కేసీఆర్ నిర్ణయం భేష్



24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ప్రభుత్వం ఇవ్వడంతో రైతులకు కరెంట్ కష్టాలు తీరాయి. కరెంట్ కోసం ఎదురుచూసే రోజులు గతంలో ఉండేవి. కరెంట్ సరైన సమయంలో రాకపోవడంతో చాలా మంది రైతులు వేసిన వరి పంటలు ఎండిపోయి తీవ్ర నష్టం వచ్చేది. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత కరెంట్ కోసం ఎదురుచూసే రోజులు పోయి, మంచి రోజులు వచ్చాయి. రైతుల కోసం సీఎం కేసీఆర్ నిర్ణయం భేష్‌గా ఉంది.

–ఏనుగు చంద్రారెడ్డి, రైతు, చామాపూర్, మోటకొండూర్ మండలం

కరెంట్ తిప్పలు తప్పాయి



గతంలో వ్యవసాయం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు ఉండేది. కరెంట్ కోసం రాత్రింబవళ్లు ఎదురు చూసేవాళ్లం. అసలు కరెంట్ వస్తుందో రాదోనన్న భయం రైతుల్లో ఉండేది. గత ప్రభుత్వాలు కరెంట్ ఇవ్వాలన్న ధ్యాసే ఉండేది కాదు. ఒక వేళ ఇచ్చినా, అరకొరగా ఉండేది. పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకున్న రోజులు ఉన్నాయి. తెలంగాణ ఏర్పాటై సీఎంగా కేసీఆర్ వచ్చిన తర్వాత రైతులకు సరైన న్యాయం జరుగుతున్నది. కరెంట్ తిప్పలు తప్పడంతో పాటు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్ల రైతు పంట పొలాల్లో నీళ్లు సరైన సమయంలో పెట్టుకోవచ్చు.

–మల్లారెడ్డి, రైతు, చాడ, మోటకొండూర్ మండలం

నాడు రెండు ఎకరాలు .నేడు నాలుగు ఎకరాలు



నాడు తొమ్మిది గంటల కరెంట్ వచ్చినప్పుడు రెండు ఎకరాల్లో సాగు చేశా. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇవ్వడంతో నాలుగు ఎకరాలు సాగు చేశా. నాకున్న ఆరు ఎకరాల్లో రెండు బోర్లు వేయగా నేడు నీటిమట్టం పుష్కలంగా ఉండడం, 24 గంటల కరెంట్ ఇవ్వడంతో రాత్రిపూట బావుల వద్దకు వెళ్లే బాధ తప్పింది. అవసరమైనప్పుడల్లా మోటర్లను ఆన్ చేసుకునేందుకు కరెంట్ ఉండడం ఎంతో సంతోషకరం. రైతులం సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం.

–సామ వీరారెడ్డి, రైతు, ఖప్రాయిపల్లి, ఆత్మకూరు(ఎం)

అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్

భువనగిరి టౌన్ : క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదుగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో జి.వెంకటస్వామి స్మారక టీ -20 క్రికెట్ టోర్నమెంట్ జిల్లా జట్టు ఎంపిక పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయని చెప్పారు. క్రీడాకారులు సమష్టిగా రాణించాలని ఆకాంక్షించారు. గెలుపోటములు సహజమని, ఓటములకు కుంగిపోవద్దని చెప్పారు. క్రీడాకారులు క్రీడల్లో క్రీడాస్ఫూర్తిని కనబర్చాలన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శులు నాయిని శ్రీనివాస్‌రావు, కొల్లుల అమరేందర్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వివేక్ జి.వెంకటస్వామి స్మారక టీ-20 టోర్నమెంట్‌ను సొంత ఖర్చుతో నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చందుపట్ల వెంకటేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు గోమారి సుధాకర్‌రెడ్డి, నక్కల చిరంజీవియాదవ్, జిల్లా నాయకులు అతికం లక్ష్మీనారాయణ, జనగాం పాండు, కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, అబ్బగాని వెంకటేష్‌గౌడ్, సుర్వి శ్రీనివాస్, కౌన్సిలర్లు పోలిశెట్టి అనిల్‌కుమార్, ఎ.వి.కిరణ్‌కుమార్, నాయకులు చందుపట్ల రాజేశ్వర్‌రావు, టప్పు, కంచనపల్లి నర్సింగరావు, హిరేకార్ రమేష్, జిలుగు సందీప్, నర్సారెడ్డి, పడిగెల అనిల్, బచ్చు ప్రవీణ్, గంగారపు స్వామి, భూషపాక రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి



ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి మంగళవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

-భువనగిరి టౌన్



మాట్లాడుతున్న పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్

చేనేత కార్మికులు ఆర్‌పీఎల్ పథకాన్ని

సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : రికగ్నేషన్ ఆఫ్ ప్రైమరీ లెర్నింగ్(ఆర్‌పీఎల్) పథకం ద్వారా చేనేత కార్మికులకు అందించే రెండు రోజులు వృత్తి నైపుణ్య శిక్షణను ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద చేనేత కార్మికులకు ఈ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. పోచంపల్లి చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణా కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డు కలిగి ఉండి బ్యాంకు ఖాతా కలిగి ఉండి కనీసం 6 సంవత్సరాలు ఈ చేనేత వృత్తిలో పనిచేసే వారికి ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా చేనేత కార్మికులకు రెండు రోజులు డైయర్స్, జాక్వార్డ్ డిజైనర్స్, ఇక్కత్, కలంకారి రంగాల్లో వృత్తిపరమైన మెళకువలను నేర్పి వారి నైపుణ్యాన్ని మరింత పెంచడానికి శిక్షణ అందిస్తారన్నారు. రెండు రోజుల శిక్షణా కాలంలో రోజుకు 500 రూ. చొప్పున వేజేస్ లాస్‌ను అందజేస్తామన్నారు. పోచంపల్లి చేనేత సహకార సంఘం ద్వారా వెయ్యి మందికి శిక్షణ ఇస్తున్నామన్నారు. షార్ప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా 500 మందికి నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని చేనేత నాయకులు తడక వెంకటేశం ప్రారంభించారు. అనంతరం వారికి కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవీందర్, పోచంపల్లి సహకార సంఘం ప్రతినిధులు సూరపల్లి శ్రీనివాస్, సిద్దిరాములు, గుండు వెంకటేశం, అంకం మురళి, ఈ షార్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సాయికృష్ణ, మాజీ హ్యాండ్లూమ్ బోర్డు డైరెక్టర్ యాదగిరి, పట్నం కృష్ణ కుమార్, బడుగు చండికేశ్వర్, భారత లవకుమార్, చింతకింది రమేశ్ పాల్గొన్నారు.



హాజరైన చేనేత కార్మికులు

నేడు సావిత్రీబాయి జయంతి



కుల వివక్షపై సమరశంఖం పూరించిన మహిళ

స్త్రీ విముక్తి ఉద్యమాలకు పునాదులు

పాఠశాలలను ప్రారంభించి విద్యావ్యాప్తిలో మమేకం

యాదాద్రిభువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : చదువు నేర్చిన పడుచు.. అన్నింటా ముందు నడుచు.. అని నినదించి, భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, స్త్రీ విముక్తి ఉద్యమాలకు పునాదులు వేసి జ్ఞానం కోసం ప్రజాస్వామిక ఉద్యమం నడిపిన ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే. కుల వివక్షత, బ్రాహ్మణ కుల సంస్కృతికి వ్యతిరేకంగా ఉద్యమించిన క్రాంతిజ్యోతి, ఉద్యమ స్ఫూర్తితో అణచివేయబడిన వారికి పాఠశాలలను నెలకొల్పిన విద్యాజ్యోతి సావిత్రీబాయి పూలే జయంతి ఉపాధ్యాయ దినోత్సవం కాకపోవడం ఆలోచించాల్సిన విషయం. సావిత్రీబాయి 1831 జనవరి 3న సతారాం జిల్లా మహరాష్ట్రలో నాయిగావ్ గ్రామంలో మాలి కులానికి చెందిన లక్ష్మీబాయి, ఖండోజీ దంపతులకు జన్మించింది. నాడు భారతదేశంలో అగ్రకుల ఆధిపత్యం, అగ్రరాజ్యం ఆంగ్లేయుల పాలనలో ఫీడ, అణచివేత, సంప్రదాయవాదుల కులం, మతం పేర్ల కింది కులాలని అణచివేస్తున్న సమయంలో అణచివేతకు గురవుతున్న కులాల విద్యపొందడం నేరంగా భావించిన సమాజంలో జన్మించి చదువుకు నోచుకోని ఆ తల్లి భారతదేశంలో విద్యారంగంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని ఊహించలేదు నాటి అగ్రకుల సమాజం. నాటి బాల్య వివాహ వ్యవస్థ కారణంగా 1840లో సావిత్రీబాయి 9 సంవత్సరాల వయస్సులో 13 సంవత్సరాల జ్యోతిభాపూలేచే వివాహం జరిగింది. ఆధునిక భారతదేశంలో అంటరాని వారి అభివృద్ధి కోసం విద్యా, విజ్ఞానం కోసం వారి జీవన విధానం మార్పు కోసం, అహోరాత్రులు శ్రమించి సాంఘీక విప్లవకారుడు జ్యోతిభాపూలే సహదర్మచారినిగా ఆయన సాంఘికోద్యమారధానికి మరోచక్రంగా మారింది. బహుజన సమాజం భవిష్యత్తు బాగుపడాలంటే మొదట తల్లులు విద్య నేర్చుకోవాలని వారి ద్వారా వారి పిల్లలు బాల్యంలో నేర్పె చదువు భవిష్యత్తుకు పునాదిగా ఉంటుందని గ్రహించిన మేధావి సావిత్రీబాయిపూలే.

ఉపాధ్యాయురాలిగా..

సావిత్రీబాయి పూలేకు చదువు నేర్పించి 1946-47 సంవత్సరంలో 4వ తరగతి పరీక్ష నార్మల్ స్కూలులో రాసింది. చదువుకొని క్రిస్పియన్ మిషనరీ ద్వారా ట్రైయినింగ్ పొందడం జరిగింది. పూలే దంపతులు పూణా పరిసర ప్రాంతంలో బలమైన సామాజిక చైతన్యం కోసం కృషి చేశారు. సావిత్రీబాయి, 1947 సంవత్సరం సుగుణబాయితో కలిసి పూణెలోని మహర్‌వాడలో మొదటి పాఠశాల స్థాపించారు. ఇది భారతదేశంలో మొదటి మహిళా పాఠశాల, ఆ తర్వాత బిడీవాడలో హెడ్‌మిస్‌గాను, యువతుల కోసం పూణె చుట్టూ ప్రాంతాల్లో ఎన్నో పాఠశాలలు నెలకొల్పారు. సావిత్రీబాయి నెలకొల్పిన పాఠశాలల విద్యార్థులు 1852-53 సంవత్సరంలో పబ్లిక్ పరీక్షకు 237 మంది బాలికలు పూణె కళాశాలలో పరీక్షలకు హాజరయ్యారు. వీరిని అభినందించడానికి దాదాపు 3000 మంది రావడం జరిగింది. 16 నవంబర్ 1852లో ఆదర్శ ఉపాధ్యాయురాలిగా సన్మానం పొందారు. 12 ఫిబ్రవరి 1953లో మేజర్ కాడీ బ్రిటీష్ నుంచి ప్రత్యేక సన్మానం పొందారు. 1955లో రాత్రి పాఠశాల ప్రారంభించారు. పూలే దంపతులు 1863లో అనాథ శరణాలయాలు, అంటరాని వారికోసం తన బావినీటి ఇచ్చారు. నిరాదారణకు గురైన బ్రాహ్మణ విదవ మహిళలను ఆదరించింది. కాశిబాయి మహిళకు జన్మించిన బాలున్ని 1874లో దత్తత తీసుకున్నారు. అతనే డాక్టర్ యశ్వంతరావు. ఇలాంటి వారికోసం ఆశ్రమం ఏర్పాటు చేశారు. 1876-77 మధ్య మహరాష్ట్ర ప్రభుత్వం చేత 52 ఉచిత హాస్టళ్లను ఏర్పాటు చేశారు. 1870 నాటి పరిస్థితులకు అనుగుణంగా సత్వరచర్యలు చేపట్టాలని బ్రిటీష్ ప్రభుత్వానికి విన్నవించింది. కార్మిక మహిళా సమాఖ్య ఏర్పాటు చేసింది. మహరాష్ట్ర 1997-98 సంవత్సరమును ఆమె శతసంవత్సరంగా ప్రకటించింది. 10 మార్చి 1998 భారత ప్రభుత్వం ఆమె చిత్రపటంతో పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది. 9 నవంబర్ 2014న పూణె యూనివర్సిటికి సావిత్రీబాయి పూలే యునివర్సిటిగా నామకరణం చేశారు. స్త్రీ విముక్తి కోసం, మహిళా కార్మికుల కోసం, బాలికా విద్య కోసం పోరాటం చేశారు. 28 నవంబర్ 1890 పూలే మరణానంతరం ఆయన అంత్యక్రియలను స్వతహగా నిర్వహించింది. ఆయన అనంతరం 1893లో సత్యశోధక్ సమాజ్‌కు చైర్ పర్సన్ అయ్యారు. ఆమె భావజాల వ్యాప్తి కోసం కవితలు రాయడం జరిగింది. కావ్యపూలే (1854), భవన్ కషిసుబోద్ రత్నాకర్ -1893 అనే కవితా సంకలనాలు రాశారు. జ్ఞానం లేదు, విద్యలేదు, అర్జన కోసం జిగ్జాన లేదు' '' Go get Education''.. ఎందరో మహనీయులకు ఆదర్శ గురువులయ్యారు. స్వయంగా డాక్టర్ బాబాసాహెబ్ నా మొదటి గురువు. ప్రాచీన యుగంలో -బుద్దుడు, రెండవ గురువు ఆధునిక యుగంలో -పూలే అని గర్వంగా చాటారు. సావిత్రాబాయి పూలే తన కుమారుడు డాక్టర్ యశ్వంత్‌తో కలిసి ప్లేగువ్యాధిగ్రస్తులకు వైద్యం చేస్తూ వ్యాధికి గురైంది. 1897 మార్చి 10న సావిత్రీబాయి పూలే మరణించారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సాంబశివరావు



మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సాంబశివరావు

భువనగిరి టౌన్ : జనవరి 28, మార్చి 11 తేదీల్లో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. పట్టణంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంపై మంగళవారం వైద్య ఆరోగ్య సిబ్బందికి నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోలియో వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా పనిచేయాలన్నారు. జిల్లాలో 0-5 వయసు గల చిన్నారులు 61,895 మంది ఉన్నారని చెప్పారు. వీరికి పోలియో చుక్కలు వేసేందుకు 625 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు బస్టాండ్, రైల్వేస్టేషన్ తదితర రద్దీ ప్రదేశాల్లో మరో 20 పల్స్ పోలియో కేంద్రాలు, 20 మొబైల్ టీంలను పనిచేస్తాయన్నారు. జిల్లాలో ముఖ్యంగా 245 హై రిస్క్ కేంద్రాలను గుర్తించామని, ఆ పరిధిలో దాదాపు 1924 మంది చిన్నారులు ఉంటారని చెప్పారు. జిల్లా 0-5 వయసు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమానికి 2460 మంది వైద్య ఆరోగ్య సిబ్బంది కేటాయించామని చెప్పిన ఆయన ఎప్పటికప్పుడు 64 మంది సూపర్‌వైజర్లు, 20 మంది మెడికల్ ఆఫీసర్లు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. జిల్లాలో పోలియో వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీఐవో డాక్టర్ పరిపూర్ణాచారి, సర్వలెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.ప్రమోద్, హెచ్‌ఈవో శౌకత్ అలీ పాల్గొన్నారు.



పాల్గొన్న వైద్య ఆరోగ్య సిబ్బంది



భలే ఉపాయం.. కొంగలు మాయం

ఆత్మకూరు(ఎం): నాటు వేసిన పొలంలో రకరకాల పక్షులు, కొంగలు వాలి నాటును తొక్కి పాడు చేస్తాయి. అయితే పొలంలో కొంగలు వాలకుండ ఉండేందుకు మండల కేంద్రంలోని ఓ రైతు సరికొత్త ఉపాయాన్ని ఎంచుకున్నాడు. పొలాల మధ్య, ఒడ్డుల వెంట రంగురంగుల ప్లాస్టిక్ కవర్లు, డబ్బాలు కట్లాడు. అప్పటి నుంచి కొంగల బాధ తగ్గడంతో మిగతా రైతులు కూడా ఇదే పద్ధతిని పాటిస్తున్నారు.



MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ -నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM
ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

చౌటుప్పల్

ntnews.com ntyadadri.com

బాలుకు ఘన స్వాగతం



బాలును శాలువాతో సన్మానిస్తున్న టీఆర్‌ఎస్వీ నాయకులు

రామన్నపేట: టీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగ బాలుకు మండల టీఆర్‌ఎస్వీ నాయకులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం యాదాద్రి భువనగిరి నుంచి నల్లగొండలో జరిగే టీఆర్‌ఎస్ మీటింగ్‌కు బయలుదేరిన బాలుకు సుభాష్‌సెంటర్ వద్ద టీఆర్‌ఎస్వీ నాయకులు స్వాగతం పలికారు. ఆయనకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి టీఆర్‌ఎస్వీ నకిరేకల్ ప్రధాన కార్యదర్శి చినపాక రమేశ్ సమక్షంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన కేజీ టు పీజీ ఉచిత విద్య, సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ నాయకులు ఉపేందర్, హరి, మల్లేశ్, సుందర్, బంగారపు విక్రమ్, సతీశ్, గణేశ్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న బొంగు లావణ్యజంగయ్యగౌడ్

చౌటుప్పల్ రూరల్ : గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ బొంగులావణ్యజంగయ్యగౌడ్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్‌పట్టణ గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆదాయవ్యయాలను చదివివినిపించారు. అదేవిధంగా పట్టణాభివృద్ధికి చేపట్టాల్సిన, చేపట్టబోయే అభివృద్ధిపనుల గురించి చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న మౌలికవసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, వార్డుసభ్యులు పెద్ది కృష్ణ, ఎండీ బాబాషరిఫ్, బత్తుల విప్లవ్‌కుమార్, గ్రామస్తులు మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, గోపగోని లక్ష్మణ్, ఊడుగు రమేశ్, గుర్రం శ్రీను పాల్గొన్నారు.

పరిశుభ్రతను పాటించాలి



చెక్‌లు పంపిణీ చేస్తున్న చిప్పలపల్లి మహేందర్‌నాథ్

అడ్డగూడూరు: ప్రతిఒక్కరు పరిశుభ్రతను పాటించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్ అన్నారు. డి.రేపాకలో మరుగుదొడ్డి నిర్మించుకొన్న లబ్ధిదారులకు మంగళవారం చెక్‌లను పంపిణీ చేశారు. ఎంపీడీవో కె.వెంకటనర్సయ్య, సర్పంచ్ సూరారం ఎల్లమ్మ, ఏపీవో కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు సూరారం భిక్షం, చిత్తలూరి సత్తయ్య, చిప్పలపల్లి నరేందర్, యాదయ్య, మెల్కాపురి సత్తయ్య, సూరారం గోపాల్ పాల్గొన్నారు.



గ్రామ సభలో పాల్గొన్న సర్పంచ్

రామన్నపేట : మరుగుదొడ్లను నిర్మించుకోవాలని సర్పంచ్ మొగులయ్య కోరారు. మంగళవారం రామన్నపేట గ్రామసభ జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రూ.12వేలు, ఓడీఎఫ్ నిధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు సత్యనారాయణ, శ్రీరాములు, సుభద్రజ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ కునూరు కృష్ణ గౌడ్, సిబ్బంది నకిరేకంటి రాము, బింపాక ప్రవీణ్, రామస్వామి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్‌డీలర్లకు బయోమెట్రిక్ మిషన్లు పంపిణీ

పాల్గొన్న తహసీల్దార్లు, రేషన్ డీలర్లు

అడ్డగూడూరు: రేషన్ డీలర్లకు బయోమెట్రిక్ మిషన్లను మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద డీటీ లాయక్‌ఆలీ పంపిణీ చేశారు.మండలంలో 20 మంది డీలర్లకు మిషన్లను అందజేశారు. ఈ నెల నుంచి బయోమెట్రిక్ మిషన్ల ద్వారా సరుకులు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.ప్రజలు ఆధార్‌కార్డు నమోదు, వేలి ముద్రలతో సరుకులు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, డీలర్ల సంఘం మండలాధ్యక్షుడు కె.గంగేశ్వర్, గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

మోత్కూరు : మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన రేషన్ డీలర్లకు మండల తహసీల్దార్ జి.దశరథ్‌నాయక్ ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డీలర్లకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. నిర్ణీత కొలతల ప్రకారం సరుకులను అంద చేయాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

రామన్నపేట: రేషన్ డీలర్లకు ఈ-పాస్ యంత్రాలు, ఎలక్ట్రానిక్ కాంటలను తహసీల్దార్ రవీందర్ సాగర్ మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని 30 మంది రేషన్ డీలర్లకు ఎలక్ట్రానిక్ కాంటలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది డీటీ ఎండీ ఇబ్రహీం, నజీర్, శ్రీనివాస్, నరేంద్రచారి, ఆర్‌ఐలు హాజీపాషా, నాగరాజు, వీఆర్వోలు, మండల డీలర్లు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: రాష్ట్రప్రభుత్వం అందజేస్తున్న బయోమెట్రిక్ మిషన్‌లను మండలంలోని 30 మంది రేషన్ డీలర్లకు మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్ అందజేశారు.కార్యక్రమంలో డీలర్లు పాపిరెడ్డి, అంజయ్య, బద్రయ్య, మల్లేశ్, అంజయ్య పాల్గొన్నారు.



మిషన్లు పంపిణీ చేస్తున్న డీటీ లాయక్‌ఆలీ



మోత్కూరులో రేషన్ డీలర్లకు వేయింగ్ మిషన్లు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ దశరథనాయక్



ఈ-పాస్ ఎలక్ట్రానిక్ కాంటాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ రవీందర్ సాగర్



రేషన్ డీలర్లకు బయోమెట్రిక్ మిషన్‌లను అందజేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్

పాఠశాలల బలోపేతానికి

ఎస్‌ఎండీసీ కమిటీలు పనిచేయాలి

చౌటుప్పల్ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎస్‌ఎండీసీ కమిటీలు పనిచేయాలని ఎంఈవో బోనగిరి రాములు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని మండలవనరుల కేంద్రంలో ఆర్‌ఎంఎస్‌ఏ కింద పాఠశాల యాజమాన్య అభివృద్ధి కమిటీ సభ్యులకు డీఈవో ఆదేశాల మేరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలుకె.వెంకట్‌రెడ్డి, ఎస్.రమేశ్, ఎం.జమదగ్ని, జి.రమేశ్, కె.వేణుగోపాల్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

విశ్వకర్మ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ రూరల్ : విశ్వకర్మ మండల సమావేశం మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించారు.ఈసందర్భంగా ఆసంఘం పట్టణకమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా మండలోజు భిక్షమాచారి, అధ్యక్షుడిగా శానగొండ రాజుచారి, ప్రధానకార్యదర్శిగా పాలోజు శ్రీనివాసాచారి,కోశాధికారిగా పంతంగి మధనాచారిలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు బోల్లోజు రవిచారి, నాయకులు దేవరకొండ శంకరాచారి, ఎర్రోజు బ్రహ్మచారి, పోలోజు వెంకటరమణచారి,పోలోజు మారయ్యచారి పాల్గొన్నారు.



విశ్వకర్మ పట్టణ నూతనకార్యవర్గ సభ్యులు

ఆయుత ధర్మదీక్ష వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

అడ్డగూడూరు: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే డిమాండ్‌తో ఈనెల 7న గజ్వేల్‌లో తలపెట్టిన ఆయుతధర్మదీక్ష వాల్‌పోస్టర్‌ను టీఎస్‌సీపీఎస్‌ఈసీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా టీఎస్‌సీపీఎస్ మండలాధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ ఆయుతధర్మదీక్షకు సీపీఎస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, సోముశ్వర్, వెంకన్న, శివాజీ, మల్లికార్జున్, రవికుమార్, దీప్తి, రహిమున్నిషా, కవిత, జ్యోతి పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

క్రీడలతో మానసికోల్లాసం

చౌటుప్పల్ రూరల్ : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. నాయకులు గుండు మల్లయ్యగౌడ్, పాశం సంజయ్‌బాబు, సుర్వి నర్సింహగౌడ్, తాడూరి పరమేష్, ముమ్మడి నవీన్, చెరుకు కృష్ణ, నిర్నేముల అనిల్, నల్లబెల్లి వరుణ్, కె.మణి, ఎం.సతీశ్, కె.శ్రీకాంత్,కె.శశికాంత్, బి.సాయి, ఎం.ఉపేందర్, ఎం.సాగర్,జె.శివ, వెంకటేశ్,సురేశ్ పాల్గొన్నారు.



జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరణ

మోత్కూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీపీయూఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉపాధ్యాయ సంఘం నాయకులు మంగళవారంఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అండెం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు డి. కైలాసం, అనంతరెడ్డి, దుర్గాప్రసాద్, భిక్షమయ్య, డి. నిజామోద్దీన్, బాబు, రాంబాబు, జయశ్రీ, రామకృష్ణ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

నేడు విశ్రాంత ఉద్యోగుల సర్వ సభ్య సమావేశం

మోత్కూరు : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పెన్షనర్స్ డే ను బుధవారం నిర్వహిస్తున్నట్లు సంఘం మండలాధ్యక్షుడు బి.యాదిరెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అదే విధంగా సంఘం కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 70 ఏండ్లు నిండిన పెన్షనర్లను కూడా ఈ సందర్భంగా సన్మానిస్తున్నామని తెలిపారు. మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), గుండాల మండలాల పరిధిలోని విశ్రాంత ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

తుర్కపల్లి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రీయ పండిత్ పరిషత్ కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడమల్ల విశ్వరూపం అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శిగా గుడ్ల వెంకటేశ్వర్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్రీయ పండిత్ పరిషత్ జిల్లా అధ్యక్షుడు కందుల ఉపేందర్, ఐతగోని వెంకటేశ్వర్లు, గడ్డం సీనయ్య, బాలస్వామి, రవీందర్, నాగమల్లు, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధం...



ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని తిమ్మాపురం ఎక్స్‌రోడ్డు వద్ద దాత కొమిరెళ్లి వెంకట్‌రెడ్డి సహకారంతో నిర్మిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహం ప్రారంభానికి సిద్ధమైంది. విగ్రహావిష్కరణ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు.



గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ



మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పోగొట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.



వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.



మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.



సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.



కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.



తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.



వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి




ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.



మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.



కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.



మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

ఉపాధి ప్రణాళిక సిద్ధం

- 2018-19గాను 57.20 లక్షల పనిదినాలు లక్ష్యం
- 2017-18లో 70.29 లక్షల పనిదినాలు..
- ఇప్పటి వరకు చేసింది 55.20 లక్షల పనిదినాలు
- 13.12 లక్షల పనిదినాలు తక్కువ అంచనాతో ఈ ఏడాది ప్రణాళిక
- పనిదినాల కల్పనలో రాష్ట్రంలో 4వ స్థానంలో జిల్లా



సూర్యాపేట, నమస్తే తెలంగాణ : జాతీయ ఉపాధి హామీ పథకం 2005-06 సంవత్సరంలో అప్పటి యూ పీఏ ప్రభుత్వం ఈ పథకానికి చట్టం చేసింది. గ్రామాల్లో ఉండే కూలీలకు ఉపాధి కల్పించడం, కరువు సంభవించినప్పుడు గ్రామాలను వదిలి వలసలు వెళ్లకుండా పను లు కల్పించే ఉద్దేశంతో ఈ పథకానికి రూపకల్పన చేశా రు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు పొందిన కు టుంబానికి సంవత్సరంలో 100 రోజులు తప్పని సరిగ్గా పని కల్పించాల్సి ఉంది. సూర్యాపేట జిల్లాలో 2017-18 సంవత్సరానికి గాను 23 మండలాల్లో 323 గ్రామాల్లో 2,73,995 కుటుంబాలకు జాబ్ కార్డులు మం జూరు చేశారు. ఇందులో 6,36,061 మంది సభ్యులు గా ఉన్నారు. 2017-18 సంవత్సరానికిగాను జిల్లాలో 70.29 లక్షల పనిదినాలను కల్పించాలనే లక్ష్యంగా పెట్టుకున్న గ్రామీణాభివృద్ధి శాఖ ఆ లక్ష్యాన్ని చేరుకోలేక పోయింది. ఇప్పటివరకు 55.20 లక్షల పనిదినాలను క ల్పించారు. అంటే 1,53,795 కుటుంబాలలో 2,79, 913 మంది కూలీలకు మాత్రమే పని కల్పించారు. ఇందులో కూలీలకు వేతన రూపంలో రూ.60.20 కో ట్లు, సామగ్రి రూపేన రూ.21.75 కోట్లు ఇచ్చారు. ఈ పథకంలో ఒక వ్యక్తికి రోజు రూ. 187 కూలీ అందించాల్సి ఉంది. కానీ 2017-18 సంవత్సరంలో చేప్పటిన ఉపాధి పనికి ప్రభుత్వం ఇచ్చిన కూలీ సగటున రోజుకు ఒక వ్యక్తికి రూ.110 మాత్రమే కూలీని పొందారు. ప్రభుత్వం నిర్దేశించన కూలి కన్నా తక్కువగా కూలి తీసుకున్న వారు అధికంగా ఉన్నారు. ఉపాధి హామీ పథకంలో గుర్తించిన పనిలో 60 శాతానికి తగ్గకుండా లేబర్ కంపోనెంట్, 40శాతం మించకుండా మెటీరియల్ కంపోనెంట్ ఉండే విధంగా ప్రణాళికలు తయారు చేశారు.

2018-19లో 57.20 లక్షల పనిదినాలు

గత ఏడాది 70.29 లక్షల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఇప్పటి వరకు జిల్లాలో 55.20 లక్షల పనిదినాలను కల్పించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని 2017-18 సంవత్సరంలో చేపట్టిన పనుల ఆధారంగా మరో 2 లక్షల పనిదినాలను పెంచి 2018-19 సంవత్సరానికి రూ.57.20 లక్షల పనిదినాలను లక్ష్యంగా పెట్టుకుని ఉపాధి ప్రణాళికలను తయారు చేశారు. మార్చి నెల వరకు పనుల సంఖ్య కొంత మేర పెరిగే అవకాశం ఉంటుంది. గ్రామాల్లో పనులను గుర్తించి అక్కడ చేయాల్సిన పనుల ఆధారంగా ప్రణాళికలను తయారు చేశారు. ఇప్పటికే గ్రామాలలో ఉపాధి కూలీ చేసే సంఘాల్లో ప్రక్షాళనలు జరుగుతున్నాయి. ఒక్కొక్క గ్రూప్‌లో 100 రోజులు పనిచేసిన సభ్యులందరినీ ఒకే గ్రూప్ కిందికి తీసుకొస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియ జిల్లాలో కొనసాగుతున్నది. దీంతో ప్రభుత్వం ఒక వ్యక్తికి 100 రోజుల పని కల్పించడంతోపాటు రోజు అందించాల్సిన వేతనం రూ. 187 చేరుకునే అవకాశం ఉంది. దీని వల్ల పనిచేసే వారికి ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

కూలీలు చేసే పనులు

ఈ పథకం ద్వారా చెరువుల్లో పూడిక తీయడం, కాలువల్లో పేరుకు పోయిన పూడిక, చెత్తను తొలగించడం, వ్యవసాయ భూముల వద్దకు బాటలు నిర్మించడం, ఇంకుడు గుంతలు, కందకాలు తీయడం, బావుల తవ్వకం, రోడ్ల నిర్మాణాలు, మొక్కలు నాటడం, శ్మశాన వాటికలు, కిచెన్ షెడ్ల నిర్మాణం తదితర పనులు చేస్తారు. మెటీరియల్ కంపోనెంట్ కింద భవనాలు, కంపౌడ్ వాల్స్, సీసీ రోడ్లు నిర్మాణం వంటివి చేయాల్సి ఉంటుంది. ఈ పనులను ఆయా గ్రామాల్లో గుర్తించి కూలీలతో చేయిస్తారు.

ఈ ఏడాది రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తాం

ఉపాధి హామీ పథకంలో 2017-18 సంవత్సరంలో ఎక్కువ పని దినాలు కల్పించిన జిల్లాగా సూర్యాపేట రాష్ట్రంలోనే 4వ స్థానంలో ఉన్నది. పనులను త్వరగా గుర్తించి ఈ ఏడాది రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా ఉండే విధంగా ప్రణాళికలను తయారు చేశాం. 2018 -19 సంవత్సరానికి 57.20 లక్షల పనిదినాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించాం. జిల్లా కలెక్టర్ ఆమోదం తరువాత ఈ ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తాం.

– సుందరి కిరణ్‌కుమార్,
జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి, సూర్యాపేట

భువనగిరి

ntnews.com ntyadadri.com

నేడు ఎంపీ, ఎమ్మెల్యే రాక

భువనగిరి టౌన్ : భువనగిరి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిలు బుధవారం భువనగిరి పట్టణంలో పర్యటించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు హెచ్‌ఎండీఏ నిధులు రూ.2.39కోట్లతో పట్టణంలోని ప్రధానరహదారిలో చేపట్టనున్న స్ట్రీట్‌లైట్, మీడయన్స్ తదితర ఆధునీకరణ పనులు వారు ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం 11.00 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ కార్మికులకు స్వెటర్లు అందజేస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరుకావాలని కోరారు.

ఏర్పాట్ల పరిశీలన..

హెచ్‌ఎండీఏ నిధులు రూ.2.39 కోట్లతో పట్టణ ప్రధాన రహదారిలో చేపట్టనున్న స్ట్రీట్‌లైట్, మీడయన్స్ పనులను బుధవారం ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, హెచ్‌ఎండీఏ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డిలు మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, పొలిశెట్టి అనిల్‌కుమార్, ఎ.వి.కిరణ్‌కుమార్, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలి


గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ ఉపేందర్‌బోస్

వలిగొండ : ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మంచుకోవాలని సర్పంచ్ పబ్బు ఉపేందర్‌బోస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలిగొండ సమీపంలోని మూసీనది నుంచి వలిగొండ పట్టణ ప్రజలకు అనుమతులిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సభలో ఎంపీటీసీ జ్యోతీసత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు దరిదాస్ నర్సింహ, రాములు, గోద మహేశ్వరి, గ్రామస్తులు శ్రీరాములు, జంగారెడ్డి, యాదగిరి, కిష్టయ్య, మైసయ్య, భిక్షపతి, పాల్గొన్నారు.

వివిధ గ్రామాల్లో..

మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో మంగళవారం ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న సర్పంచ్ పబ్బు ఉపేందర్‌బోస్

వలిగొండ: చేనేత కార్మికులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పబ్బు ఉపేందర్‌బోస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కళాకారుల భవన్‌లో కేంద్ర ప్రభుత్వ ప్రధాన మంత్రి కౌసల్ వికాస్ యోజన ద్వారా 3 రోజుల పాటు నిర్వహించే ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణలో పాల్గొన్న కార్మికులకు స్టైఫండ్, సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. డయ్యర్, డిజైన్స్, కలంకారి తదితర అంశాల్లో శిక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జ్యోతి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, రాములు, లక్ష్మయ్య, గోపాల్, సంఘం మేనేజర్ నర్సయ్య, నాయకులు నర్సింహ, యాదగిరి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఈ పాస్ మిషన్లు, డిజిటల్ కాంటాల పంపిణీ


రేషర్ డీలర్లకు ఈ పాస్ మిషన్, డిజిటల్ కాంటా అందజేస్తున్న తహసీల్దార్ భానుప్రకాశ్

భూదాన్‌పోచపల్లి : రేషన్ దుకాణాల్లో అక్రమాలకు చెక్కు పెట్టేందుకు గాను తెలంగాణ సర్కారు ప్రవేశపెట్టిన డిజిటల్ కాంటాల విధానానికి అధికారులు శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని 28 రేషన్ దుకాణాల డీలర్లకు మంగళవారం తహసీల్దార్ భానుప్రకాశ్ డిజిటర్ కాంటాలతో పాటు ఈ పాస్ మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి ప్రతి రేషన్ దుకాణంలో ఈ పాస్ ద్వారా సరుకులు సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌వో నర్సిరెడ్డి, మండల రేషన్ డీలర్ల సంఘం అద్యక్షుడు గోడళ్ల ప్రభాకర్, చెరుకు ఆనంద్, రేగొండ సుదర్శన్, కొయ్యడ నర్సింహ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల స్వచ్ఛభారత్


పోలీస్ స్టేషన్ ఆవరణలో శుభ్రం చేస్తున్న విద్యార్థులు, సిబ్బంది

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పోలీస్‌స్టేషన్‌లో ఆవరణలోని పిచ్చి మొక్కలు తొలగించి, పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఎస్సై రాఘవేందర్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు సేవా భావాన్ని కలిగి ఉండటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్-2 ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజేశ్వరమ్మ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన టీఆర్‌ఎస్ నాయకులు


ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని కలిసిన టీఆర్‌ఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి ఇటీవల టీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం కలిశారు. కొత్త , పాత నేతలు సమన్వయంతో ముందుకుసాగడానికి మండలంలో ఒక సమావేశం నిర్వహించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మట్లాడుతూ త్వరలో మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత న్యాయం కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జడ్పీటీసీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ చిట్టిప్రోలు శ్రీనివాస్, పగిళ్ల రాంరెడ్డి, ముత్యాల మహిపాల్‌రెడ్డి, నోముల మాధవరెడ్డి, గుణింగంటి మల్లేశం గౌడ్, గొంగిడి వెంకట్‌రెడ్డి, కేసారం బాల్‌రెడ్డి, వంకమామిడి సర్పంచ్ గుర్రం విఠల్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

వలిగొండ: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, కుంభం అనీల్ యువసేన నాయకులు కేంద్ర కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. మంగళవారం వలిగొండలోని అతిథి గృహంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ భువనగిరి కాంగ్రెస్ ఇన్‌చార్జి కుంభం అనీల్‌కుమార్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర నాటి కాంగ్రెస్ ఇన్‌చార్జి ద్విగ్విజయ్‌సింగ్ ఆదేశాల మేరకే నియమించడం జరిగిందన్నారు. నల్లగొండ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు పోటీలో ఉండగా రాష్ట్ర నేతలు కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లగా కుంభం అనీల్ కుమార్‌రెడ్డిని భువనగిరి నియోజకవర్గం ఇన్‌చార్జిగా నియమించగా.. ఎమ్మెల్సీగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని పోటీ చేయడానికి నిర్ణయించిందని స్పష్టం చేశారు. భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న అనీల్‌కుమార్‌రెడ్డిని ఇన్‌చార్జిగా నేను ఒప్పుకోను అని ఆయన చెప్పడం కాంగ్రెస్ నాయకులమంతా ముక్త కంఠంతో ఖండిస్తున్నామన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గ్రూప్ రాజకీయాలు మానుకొని కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు జానికి రాములు, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, పబ్బు సురేందర్, బోల్ల శ్రీనివాస్, బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న, కొండ్రేటి సాయి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న పీవీ శ్యాంసుందర్‌రావు

భువనగిరిఅర్బన్: మండల కేంద్రం, గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో మండలాల కమిటీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పార్టీ కమిటీలు, శక్తి కేంద్రాల సవరణలు, పోలింగ్ బూతుల్లోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఆయా మండలాల్లో అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధికి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, జిల్లా ఇన్‌చార్జి నరేందర్ రావు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వేముల అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాతంశెట్టి రవీందర్, దూడల భిక్షం, దోనూరి వీరారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శులు నర్ల నర్సింగ్‌రావు, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చంద మహేందర్, ఆంజనేయులు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

వలిగొండ: మండల కేంద్రంలోని ఎమ్మార్సీఎస్ కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. టీపీయూఎస్ మండల అధ్యక్షుడు మైసొల్ల కిరణ్‌కుమార్ అధ్యక్షతన ఎంపీడీవో విజయ్‌నాయక్, ఎంఈవో విజయ్‌రావు, సర్పంచ్ పబ్బు ఉపేందర్‌బోస్, పీఆర్‌ఏఈ ఇంద్రసేనారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పద్మావతి, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశం కృష్ణ మూర్తి, మాజీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బందారపు లింగస్వామి, తపస్ నాయకులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నిర్మల, రమేశ్, కుమారస్వామి, సత్తయ్య, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీధర్, భిక్షమయ్య, వెంకటేశ్, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ధ్యాన శిక్షణ తరగతులు ప్రారంభం

వలిగొండ: మండల కేంద్రంలోని శివసాయి ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ద సైన్స్ ఆఫ్ స్టిల్‌నెస్ వారి సౌజన్యంతో పైళ్ల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా రిలాక్స్ అవంది చేతన్యాన్ని విస్తరించండి అనే అంశం పై గాయత్రి పాఠశాల, పవిత్రాత్మ, ప్రతిభ పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థులకు శిక్షణకు హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా ట్రస్మ కార్యదర్శి పాలకుర్ల వెంకటేశం, గాయత్రి పాఠశాల వైస్ చైర్మన్ మురళిధర్‌రెడ్డి, కొంతం భిక్షపతి, ప్రిన్సిపాల్ సిస్టర్ సిలోమినా, ఉపాధ్యాయులు సాంబశివుడు, ఆంజనేయులు, పాండు, చిరంజీవి, శ్వేత, మచ్చగిరి, శ్రీ విద్య, సుదీర్,ప్రతీఫ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయి శతాబ్ది ఉత్సవాలు


రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న సిద్ధగురు రమణానంద మహర్షి

భువనగిరిరూరల్ : శిష్యుడి వెంటే అనుక్షణం అదృశ్యశక్తిగా గురువు ఉంటాడని సిద్ధగురు రమణానంద మహర్షి అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలోని శివశక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో నిర్వహిస్తున్న సాయి శతాబ్ది వేడుకల్లో భాగంగా మంగళవారం ఆయన భక్తులకు ఉపదేశాన్నిచ్చి మాట్లాడారు. సిద్ధగురువులు భక్తులకు వెన్నంటి ఉంటారన్నారు. నిజమైన భక్తులు గురువులకు పేవించడం చాలా కష్టతరమన్నారు. సిద్ధగురువుల కృప లభించాలంటే అనుక్షణం పరీక్షలను అధిగమించాలన్నారు. ఈసందర్భంగా మహర్షి భక్తులకు అనుగ్రహ భాషనం చేసి, మూడు అడుగుల బంగారు శివలింగానికి విషేష ద్రవ్యాలతో అభిషేకం చేశారు.

రక్తదానం గొప్పది..

అన్నిదానాల్లో కెల్ల రక్తదానం గొప్పదని సిద్ధగురు రమణానంద మహర్షి అన్నారు. వాసవీ క్లబ్, రమణానంద మహర్షి చారిటబుల్‌ట్రస్ట్, రెడ్‌క్రాస్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని నాగిరెడ్డిపల్లి పరిధిలోని రమణేశ్వరంలో నిర్వహించిన మెగా రక్తదాన శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. సేవా కార్యక్రమాలను అనునిత్యం చేపట్టడంతో ప్రజల్లో ప్రేమా భావం పెరుగుతుందన్నారు. వాసవీ క్లబ్ చేపడుతున్న స్వచ్ఛంద సేవలకు మంచి గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు వేలూరు రవీంద్రనాథ్, మాజీ గవర్నర్ ఇరుకుల్ల రామకృష్ణ, వాసవీక్లబ్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు నాగేందర్, వెంకటేశం, మహేశ్, లక్ష్మినర్సింహారెడ్డి, నవీన్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, సత్యంగౌడ్, అనీల్, లక్ష్మినర్సయ్య పాల్గొన్నారు.

కిరాతకం

- కూతురుకు విషమిచ్చి తానూ తాగిన తండ్రి
- గొడవపడిన అత్తపై బ్లేడుతో దాడి
- చింతలపాలెం మండలం తమ్మారంలో ఘటన

చింతలపాలెం : కుటుంబ కలహాలతో విచక్షణ జ్ఞానం మరిచి కూతురికి ఎలుకల మందు తాపించి.. అపై తానూ తాగాడు.. అపై గొడవపడిన అత్తపై మృగంలా దాడి చేసి గొంతు కోశాడు ఓ అల్లుడు.. ఈ ఘటన చింతలపాలెం మండలం తమ్మారంలో మంగళవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమ్మారం గ్రామానికి చెందిన చిల్లా నర్సింహారావుకు భార్య లావణ్య, కూతురు నవ్యశ్రీ(13నెలలు) ఉంది. వీరికి ఐదేళ్ల క్రితం వివాహమైంది.


చికిత్స పొందుతున్న పాప నవ్యశ్రీ, తండ్రి నర్సింహారావు

నర్సింహారావు మేళ్లచెర్వు సువర్ణ సిమెంట్ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు అక్కడే ఇంటిని అద్దెకు తీసుకొని నివసిస్తున్నాడు. రెండు రోజుల సెలవులు రావడంతో సొంతూరు వచ్చి అదే గ్రామంలోని అత్తగారింటికి కుటుంబసభ్యులతో వెళ్లాడు. ఈ క్రమంలో భార్య, భర్తల మధ్య గొడవలు రావడంతో మంగళవారం ఉదయం పాలల్లో ఎలుకల మందు కలిపి తన కూతురికి తాపించి.. తానూ తాగాడు.. గమనించి భార్య లావణ్య కూతురిని స్థానిక దవాఖానకు తీసుకెళ్లింది. అంతలోనే అత్త లక్ష్మి, అల్లుడి మధ్య తగాదా మొదలైంది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఆమెపై దాడి చేసి బ్లేడుతో గొంతు కోశాడు. రక్తపు మడుగులో ఉన్న అత్త లక్ష్మిని స్థానికులు గమనించి హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. కుమార్తె నవ్యశ్రీకి మేళ్లచెర్వు ప్రైవేటు దవాఖానలో చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో కోదాడలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. నర్సింహారావును హుజూర్‌నగర్ దవాఖానకు తరలించారు. పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నర్సింహారావును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ పరమేష్ తెలిపారు.

సాగర్ ఎడమకాల్వలో విద్యార్థి గల్లంతు


అనాస్(ఫైల్)

వేములపల్లి : నాగార్జునసాగర్ ఎడమకాల్వలో పడి ఓ విద్యార్థి గల్లంతైన సంఘటన మంగళవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడలోని ఇస్లాంపురానికి చెందిన ఎస్‌కే.అనాస్ స్థానిక అరవింద జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. జనవరి 1న సెలవురోజు కావడంతో అదే కళాశాలకు చెందిన మరికొంతమంది స్నేహితులతో కలిసి వేములపల్లిలోని సాగర్ ఎడమకాల్వ వద్దకు వెళ్లాడు. అయితే కాలువ మెట్లు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి అనాస్ కాల్వలోకి పడిపోయాడు. పడిపోయిన స్నేహితుడిని చూసి భయంతో తోటి మిత్రులు పారిపోయారు. మంగళవారం ఉదయం పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు కాల్వకట్టపై ఉన్న బండి, చెప్పులు చూసి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు విద్యార్థికి సంబంధించిన ద్విచక్ర వాహనం ద్వారా ఆచూకి తెలుసుకుని తల్లిదండ్రులకు తెలియజేశారు. అంతకుముందు సోమవారం మధ్యాహ్నం విద్యార్థి తండ్రి అన్వర్‌పాష తన కొడుకు కన్పించడం లేదని ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని గల్లంతైన విద్యార్థి కోసం కాల్వలో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు మిర్యాలగూడ వన్‌టౌన్ ఎస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్ తెలిపారు.

వేధింపులు తాళలేక వివాహిత..

నార్కట్‌పల్లి : వేధింపులు తాళలేక ఒంటిపై కిరోసిన్ పోసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బ్రాహ్మణ వెల్లెంలలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ గోవర్దన్ తెలిపిన వివరాల ప్రకారం.. బ్రాహ్మణ వెల్లెంలకు చెందిన దామెర వెంకన్న, లక్ష్మి(30)కి 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. మద్యానికి బానిసైన భర్త వెంకన్న ఏ పనులు చేయక లక్ష్మిని వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో వేధింపులు తాళలేక లక్ష్మి సోమవారం రాత్రి ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. చుట్టుపక్కలవారు గమనించి ఆమెను చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందింది. మృతురాలి సోదరుడు లింగస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

టీఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతులను విజయవంతం చేయండి


పోస్టర్‌ను అవిష్కరిస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

మోత్కూరు: నాగార్జునసాగర్‌లో ఈ నెల 6,7 తేదీల్లో నిర్వహించనున్న టీఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని టీ ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు కూరెళ్ల ఎల్లయ్య కార్యకర్తలను కోరారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం శిక్షణ తరగతుల పోస్టర్లను అవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, ఎస్ భాస్కర్, టి భాస్కర్, వి రమేశ్, రాంమల్లయ్య, వెంకటేశ్, భాస్కర్, ఉప్పలయ్య, బోడ శ్రీను, భాస్కర్, నర్సయ్య పాల్గొన్నారు.

అక్రమాలకు చెక్ పెట్టేందుకే ఈ పాస్‌లు

సూర్యాపేటటౌన్ : సివిల్ సప్లై వ్యవస్థలో పకడ్బందీ ప్రణాళికలు లేక పోవడం వల్లనే ఇంతకాలం ఆశాఖలో పలు అక్రమాలు చోటు చేసుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అనంతరం ప్రవేశపెట్టిన ఈ–పాస్ మిషన్ల ద్వారా ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా ఉంటుందని జాయింట్ కలెక్టర్ సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక బ్రాహ్మండ్లపల్లి ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గస్థాయి డీలర్లకు ఈ పాస్ మిషన్ల వినియోగంపై నిర్వహించిన శిక్షణ, అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. డీలర్లు ఈపాస్ మిషన్ల ద్వారానే లబ్ధిదారులకు రేషన్ అందించాలన్నారు. సంబంధిత లబ్ధిదారుల వేలిముద్రను, రేషన్‌కార్డు నెంబర్‌ను తప్పకుండా మిషన్‌లో పొందుపర్చాలన్నారు. ఇంతే కాకుండా ఈపాస్ మిషన్ ద్వారా కాకుండా లబ్ధిదారులకు గతంలో లాగానే పేపర్‌పైన రాసుకొని ఇస్తే అది డీలర్‌కే నష్టమన్నా రు. నూటికి నూరుశాతం ఈపాస్‌ల మిషన్లను ప్రతి డీలర్ వినియోగించాలన్నారు. అనంతరం మిషన్లను డీలర్లకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అసిస్టెంట్ కమిషనర్ కాశీవిశ్వనాథం, డీఎం రాంపతి, డీఎస్‌ఓ అనురాధ, ఏసీఎస్ఓ మాధవి, డీటీసీఎస్‌లు సురేష్, బ్రహ్మయ్య, డీలర్ల సంఘం నాయకులు చక్రహరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శిశుగృహకు ఆడశిశువు అప్పగింత


చిన్నారిని శిశుగృహకు తరలిస్తున్న ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి, ఆడశిశువు

హాలియా, నమస్తే తెలంగాణ : రెండవ సంతానంలో పుట్టిన ఆడశిశువును సాకే ఆర్థిక స్థోమత లేక 19 రోజుల అనంతరం నల్లగొండ శిశుగృహకు అప్పగించిన సంఘటన మంగళవారం హాలియాలో చోటు చేసుకుంది. అనుముల ఐసీడీఎస్ సీడీపీఓ గంధం పద్మావతి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దవూర మండలం జయరాంతండాకు చెందిన రమావత్ భీమా, నాగమణి దంపతులకు మొదటి ఆడపిల్ల పుట్టింది. తిరిగి గత నెల 13న రెండవ సంతానంలో కూడా ఆడశిశువే జన్మించింది. ఆడపిల్లను సాకే ఆర్థిక స్తోమత లేకపోవడంతో తమ రెండవసంతానంగా పుట్టిన పాపను అంగన్‌వాడీ అధికారులకు అప్పగించడానికి వచ్చారు. దీంతో గత నెల 16న ఐసీడీఎస్ అధికారులు ఆడపిల్లల రక్షణకై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో తో గిరిజనదంపతులు తమ బిడ్డను తామేసాదుకుంటామని మనస్సు మార్చుకుని తిరిగి తమ ఇంటికి తీసుకు వెళ్లారు. తిరిగి మంగళవారం దంపతులిద్దరూ శిశువును అప్పగించడానికి రావడంతో దంపతులకు ఐసీడీఎస్ అనుముల సీడీపీఓ గంధం పద్మావతి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఐనప్పటికీ తల్లిదండ్రులు వారి మాటను వినకపోవడంతో ఆడశిశువును నల్లగొండ శిశుగృహకు అప్పగించారు. ఆమె వెంట అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, సిబ్బంది ఉన్నారు.


భిక్షం మృతదేహం

తాటిచెట్టు పైనుంచి పడి గీతకార్మికుడు మృతి

చిట్యాల : ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దకాపర్తిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వడ్డెగాని భిక్షం(54) సోమవారం సాయంత్రం కల్లు గీయడానికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతని కుటుంబ సభ్యులు వ్యవసాయబావుల వద్ద వెతుకినా అచూకీ లభించలేదు. అర్ధరాత్రి సమయంలో గ్రామ శివారులో తాటిచెట్టు వద్ద భిక్షం మృతదేహాన్ని గుర్తించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలాగోపాల్ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు

నిడమనూరు : మద్యం సేవించి వాహనం నడిపిన నేరానికి గాను వ్యక్తికి జైలు శిక్షను విధిస్తూ నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి ఎ.రాధాకృష్ణమూర్తి మంగళవారం తీర్పునిచ్చారు. కోర్టు నాజిర్ విద్యాసాగర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 13న త్రిపురారం పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహిస్తుండగా త్రిపురారం మండల కేంద్రానికి చెందిన మహ్మద్ హుస్సేన్ మద్యం సేవించి పట్టుబడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ ఆరిఫ్ మంగళవారం నిందితుడు హుస్సేన్‌ను కోర్టులో హాజరుపర్చారు.

కేసును విచారించిన జడ్జి నిందితుడికి మూడు రోజుల సాధారణ జైలు శిక్షను ఖరారు చేశారు.

బైకును ఢీకొన్న లారీ

- త్రుటిలో తప్పిన ప్రాణాప్రాయం

కొండమల్లేపల్లి : బైకును లారీ ఢీకొట్టిన సంఘటన మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోలు కోసం బంక్‌లోకి వస్తున్న పల్సర్ బైకు పైకి టిప్పర్ దూసుకెళ్లడంతో బైక్ లారీ కిందపడి నుజ్జునుజ్జయింది. ఈ ఘటనలో బైకుపై ఉన్న ఇద్దరు యువకులు పక్కకు దూకడంతో ప్రాణాపాయం తప్పింది.


లారీ కింద ఇరుక్కుపోయిన బైకు

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి


శ్రీకాంత్ మృతదేహం

చిట్యాల : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో మంగళవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 31న హైదరాబాద్‌లోని అంబర్‌పేటకు చెందిన దేవరుప్పల శ్రీకాంత్(22) తన మిత్రుడితో కలిసి గుంటూరు నుంచి హైదరాబాద్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. మండలంలోని వెల్మినేడు ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గరకు రాగానే ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో గాయపడిన శ్రీకాంత్‌ను హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

వటపత్రశయనుడిగా శ్రీలక్ష్మీనృసింహుడు



వటపత్రశాయి అలంకారంలోని శ్రీలక్ష్మీనరసింహుడికి హారతి ఇస్తున్న ప్రధానార్చకులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, నమస్తేతెలంగాణ : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి అధ్యయనోత్సవాల్లో మంగళవారం శ్రీలక్ష్మీనరసింహస్వామివారు ఉదయం వటపత్రశాయిగా రాత్రి శ్రీమహవిష్ణువుగా భక్తులకు దర్శనమిచ్చారు. విశ్వశాంతి లోకకల్యాణార్థం నిర్వహించే ఉత్సవాల్లో దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కోసం ఆయా కాలాల్లో భక్తులను కాపాడేందుకు ఆవిర్భవించిన అవతారవిశేషాలను వివరించేందుకు నాటి అవతార అలంకార రూపాలను నృసింహుడి సన్నిధిలో భక్తులకు కనువిందు కలిగే విధంగా తిరువీధుల్లో ఊరేగిస్తున్నారు. ''కృష్ణేతి మంగళం నామ యస్యవాచి ప్రవర్తతే భస్మీ భవంతి రాజేంద్ర మహాపాతక కోటయ్యా''ఎవరి నాలుకపై నిరంతరం శ్రీకృష్ణుడి నామము కదులుచుంటునో అట్టివాడు చరించిన కోటి మహాపాతకములు భస్మీపటలములు అగునని విష్ణుధర్మోత్తర పురాణం తెలుపుతున్నది. అరవిందముల వంటి తన పాదములను కరారవిందంతో ముఖారవిందంలో నిల్పుట తన కడుపులోని పద్నాలుగా భువనములను పాదాంగుష్ట అమృత బిందువులచే ఉజ్జీవింప చేయుట కృష్ణపరమాత్మ అవాజ్యమైన జగత్ సృష్టి కారణత్వమును సూచిస్తుందని శ్రీకృష్ణ అవతార వైభవాన్ని స్థానాచార్యులు రాఘవాచార్యులు, ప్రధానార్చకుడు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచర్యులు, కారంపూడి నర్సింహాచార్యులు వివరించారు. సృష్టి మొదలు శ్రీమన్నారాయణుడు సమస్త ప్రకృతిని, జీవరాశిని తన ఉదరములో పెట్టుకుని జీవరాశికి ధారకంగా, పోషకముగా అవసరమగు శక్తిని తన బోటనవేలిని నోటిలో పెట్టుకుని అందించి సర్వశక్తివంతమైన జీవరాశిని, ప్రకృతిని ఆకుపై పరుండి సృష్టించుట వటపత్రశాయి ప్రత్యేకత అని శ్రీమహాభాగవతంలో స్పష్టంగా పేర్కొన్నారు.

■ మహావిష్ణువుగా భక్తులకు దర్శనం

శ్రీమహవిష్ణువుగా..

ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న శ్రీమహవిష్ణువు అలంకారంలో శ్రీవారు మంగళవారం రాత్రి భక్తులకు దర్శనమిచ్చారు. ఆళ్వారాధులను తన ఆయుధాదివిశేషాలతో అవతరింప చేసి వారిలో తన దివ్యమంగళ రూపం సందర్శనం అనుభవింపజేసిన వైనం అపూర్వమైనదని ప్రబంధ పాశురాలలో పేర్కొనబడింది. అపరిమిత ఆనందం లోకాలకు అందచేయడం వేడుక ప్రత్యేకత. పరమపదనాథుడి దర్శించిన జన్మరాహిత్యం కలుగుతుందని ప్రధానార్చకులు వివరించారు. ఆలయ ఈవో గీత, అనువంశికధర్మకర్త నర్సింహామూర్తి, ఏఈవో భాస్కరశర్మ, చంద్రశేఖర్, రామ్మోహన్, కృష్ణ, మల్లేశ్, శివకుమార్, సూపరిండెంట్ రమేష్‌బాబు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

భూసేకరణను వేగవంతం చేయాలి

- నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జోషి
- కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం భూసేకరణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జోషి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయ సాధారణ పరిపాలన శాఖ నుంచి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ప్రాజెక్టు పనుల భూసేకరణ ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం మార్చి చివరి నాటికి జిల్లాలలో కొనసాగుతున్న ప్రాజెక్టు పనులు, భూసేకరణ కోసం అవసరమున్న నిధులకు వెంటనే ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్లకు సూచించారు. ఇప్పటివరకు కేటాయించిన నిధులు, ఖర్చు, భూసేకరణ తదితర వివరాలను నిర్దేశించిన ప్రొఫార్మాల్లో పంపాలని తెలిపారు. కలెక్టర్ అనితారామచంద్రన్ జిల్లాలోని ప్రాజెక్టు పనులు, భూసేకరణపై వివరిస్తూ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్ పనులు, బునాదిగాని, ధర్మారెడ్డి కాలువ తదితర పనులకు సంబంధించి రూ. 385 కోట్లు నిధులు అవసరమున్నట్లు వివరించారు. జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు ఆమె తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ రవినాయక్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ ఆలె ప్రియాంక, ఆర్డీవో భూపాల్‌రెడ్డి, ఇరిగేషన్ ప్రాజెక్టు ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జగదీశ్‌రెడ్డికి ప్రజల మన్ననలు

ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



మంత్రికి అభినందనలు తెలుపుతున్న విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : 24 గంటలు నిరంతరంగా విద్యుత్‌ను అందజేస్తూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి రాష్ట్ర ప్రజల మన్ననలను పొందారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రిని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కరెంటు వస్తదో రాదో తెలియని పరిస్థితి నుంచి 24 గంటలు నిరంతర సరఫరా వరకు అనేక చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు అండగా నిలబడి విజయవంతం చేశారని అభినందించారు. మంత్రి మొక్కవోని దీక్షతో శ్రమించారని, దానికి ఫలితంగా 24 గంటల విద్యుత్ సరఫరా అని ఆమె ప్రశంసించారు. విద్యుత్ ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇప్పించే విషయంలో కూడా మంత్రి చొరవ చూపారని చెప్పారు. విప్లవాత్మక విజయమందించి కరెంటు కష్టాలకు శాశ్వత విముక్తి కలిగించడం అభినందనీయమని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారన్నారు. నాడు ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుతున్నాయని తెలిపారు. విద్యుత్ రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించిన ఉద్యోగులకు మంత్రి అండగా నిలబడ్డారని చెప్పారు. తెలంగాణ ప్రజానికమంతా విద్యుత్ శాఖ పనితీరు పట్ల తృప్తిగా..ఆనందంగా ఉన్నారని తెలిపారు. తీవ్ర సంక్షోభంలో ఉన్న విద్యుత్ రంగాన్ని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే విషయంలో మంత్రి చూపించిన చొరవ అద్భుతమన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీఆర్‌ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ యాదగిరిగుట్ట మండల శాఖ అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఉన్నారు.



